**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:148 | మంగళవారం డిసెంబర్ 23 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ప్రేమతో నిండిన ప్రపంచాన్ని నిర్మిద్దాం: గురుదేవ్

బెంగళూరు: ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ధ్యానానికి గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో 150 దేశాల నుంచి 12.1 మిలియన్ల మంది పాల్గొన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్‌తో కలిసి గ్యాలప్ కీలకమైన వెల్‌బీయింగ్ అధ్యయనాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా గురుదేవ్ మాట్లాడుతూ.. "మనలో ప్రతి ఒక్కరం ధ్యానానికి రాయబారిగా మారి, మరింత అందమైన, ప్రేమతో నిండిన ప్రపంచాన్ని నిర్మిద్దాం. చివరకి మనకు ఉన్నది ఇదొక్క గ్రహమే కదా" అని పేర్కొన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం.. సమాజంలో పెరుగుతోన్న ఒత్తిడి, ఘర్షణలు, మానసిక ఆరోగ్య సవాళ్ల మధ్య శాంతి, అంతర్గత బలాన్ని అన్వేషిస్తున్న ప్రపంచ ధోరణిని ప్రతిబింబించింది. బాల్య దశలో ప్రేమ, కరుణ, అవగాహన, ఏకాగ్రత వంటి గుణాలతో మనం సహజంగానే అనుసంధానమై ఉంటామని గురుదేవ్ వివరించారు. ఆ స్థితిలో ఉండకుండా మనల్ని అడ్డుకునే పరిస్థితులను వదిలేయడమే ధ్యానం అన్నారు. మానసిక శ్రేయస్సు, సామజిక సమన్వయంలో ధ్యానం పాత్రను చాటిచెప్పేలా ఐరాస సాధారణ సభ 2024లో ప్రపంచ ధ్యాన ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2024లో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని వార్షిక కార్యక్రమంగా అధికారికంగా ఆమోదించింది. ఈ ఏడాది వేడుకలు న్యూయార్క్ నగరంలోని ఐక్యరాజ్యసమితి ట్రస్టీషిప్ కౌన్సిల్‌లో జరిగాయి.

పేజి 2లో



## రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీ కారం చుట్టిన వాజ్‌పేయీ: రామ్మోహన్‌నాయుడు

భీమవరం: దేశ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శ్రీకారం చుట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కాంగ్రెసేతర ప్రధానిగా అందరూ మెచ్చిన నాయకుడు ఆయనని కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ర్యాలీలో రామ్మోహన్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "వాజ్‌పేయి గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరముంది. రాజకీయాలంటే కేవలం అధికారం సంపాదించుకోవడమే కాదని ఆయన చాటిచెప్పారు.

పేజి 2లో



### జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేం: హైకోర్టు



2లో

### ఏపీలోని 7 సెకండరీ ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ యంత్రాలు: మంత్రి సత్యకుమార్



అమరావతి: రాష్ట్రంలోని 7 సెకండరీ ఆస్పత్రుల్లో కొత్తగా టిఫా స్కానింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

2లో

# బెల్టు షాపుల బెల్ట్ తీయండి

- ఆదాయం కాదు..ప్రజల ఆరోగ్యం ముఖ్యం
- అధికారులతో సింఎం చంద్రబాబు



అమరావతి,డిసెంబరు లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.

### కత్తితో దాడి.. ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన సీప



2లో

### కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి.. రూ. లక్షల కోట్ల అప్పులు: మంత్రి ఉత్తమ్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు.

పేజి 2లో

## బీఆర్ఎస్‌కు కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలింది: మంత్రి జూపల్లి

- బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు: బీఆర్ఎస్ పార్టీకి కండలు కరిగిపోయి కేవలం తోలు మాత్రమే మిగిలిందని, ఆ పార్టీ బాగా బలహీనపడిందని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు.
- కేసీఆర్ పర్యటన ఉద్దేశం: పాలమూరు ప్రాజెక్టు సమస్యల కోసం కాకుండా, కేవలం తన పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవడానికే కేసీఆర్ బయటకు వచ్చారని ఆయన అన్నారు.




హైదరాబాద్: రెండేళ్ల తర్వాత అధికారంలోకి రాగానే తోలు తీస్తానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెబుతున్నారని.. ఆ పార్టీకి కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలిఉందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ బలహీనపడిందని.. పార్టీ ప్రతిష్ఠ కాపాడుకోవాలనే విషయం కేసీఆర్‌కు అర్థమైందని చెప్పారు. గాంధీభవన్‌లో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కలిసి జూపల్లి మీడియాతో మాట్లాడారు.

2లో

### అమరావతి క్వాంటం వ్యాలీ భవనాలకు నిధుల కేటాయింపు

క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి రూ. 103.96 కోట్లు
రాజధానిని వరద ముంపు నుండి తప్పించేందుకు డిజైన్లు
శాఖమూరులో ఆయుష్ యూనివర్సిటీకి భూమి కేటాయింపు
జరీబు భూముల సమస్య పరిష్కారానికి రాష్ట్ర స్థాయి కమిటీ



2లో

## యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

- పార్టీ ఆవిర్భావ లక్ష్యం: యువతకు ఒక సరైన రాజకీయ వేదికను అందించాలనే ఉద్దేశంతోనే తాను 'జనసేన' పార్టీని స్థాపించానని పవన్ కల్యాణ్ తెలిపారు.
- సిద్ధాంతం ప్రాముఖ్యత: ఐడియాలజీ (సిద్ధాంతం) సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, గతంలో సిద్ధాంతాలను నమ్మి నక్సల్స్ బాట పట్టిన వేలాది మంది యువత ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తు చేశారు.

2లో



# బతికుండగానే.. తల్లి మృతి చెందినట్లు తప్పుడు ధ్రువీకరణ



**ఆమె పేరిట ఉన్న ఆస్తిని విక్రయించిన కుమారుడు**

**రిజిస్ట్రేషన్ రద్దు చేయించిన ఒంగోలు ఆర్డీవో**

ఒంగోలు కలెక్టరేట్: కన్న తల్లి బతికున్నా మృతి చెందినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఆమె పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని కుమారుడు ఇతరులకు విక్రయించగా.. ఆర్డీవో విచారించి ఆ తల్లికి న్యాయం చేసిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం కొమ్మవరం గ్రామానికి చెందిన విప్పల రమాదేవి(83)కి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. తన పోషణ గురించి కుటుంబ సభ్యులు పట్టించుకోకపోవడంతో గుంటూరులోని వృద్ధాశ్రమంలో ఉంటున్నారు. ఆమెకు తన భర్త రిజిస్ట్రార్ సెటిల్‌మెంట్ ద్వారా 1995లో స్వగ్రామంలోనే సర్వే నం.155/1లో 1.96 ఎకరాల వ్యవసాయ భూమి వచ్చింది. దీంతో రెవెన్యూ అధికారులు వెబ్‌ల్యాండ్‌లో ఆమె పేరిట నమోదు చేశారు. ఆ తర్వాత ఆమె కుమారుడు వేణుగోపాల్‌రెడ్డి భూమిని అక్రమంగా పొందాలన్న ఉద్దేశంతో రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై తల్లి మృతి చెందినట్లు ధ్రువీకరణ పత్రం సృష్టించి సదరు భూమిని ఆయన పేరు మీద మార్చుకున్నాడు. అనంతరం ఆ భూమిని 2024లో సోము చిననాగిరెడ్డి అనే వ్యక్తికి విక్రయించాడు. దీనిపై బాధితురాలు రమాదేవి ఇటీవల ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నకు ఫిర్యాదు చేశారు.

ఇరుపార్టీలకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టగా ఇరువురూ వాస్తవాన్ని అంగీకరించడంతో విక్రయ దస్తావేజును రద్దు చేయాలని దర్శి సబ్ రిజిస్ట్రార్‌కు ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేశారు. దీంతోపాటు వెబ్‌ల్యాండ్‌లో రమాదేవి పేరు తిరిగి నమోదు చేయాలని ఆర్డీవో ఆదేశించారు. సీనియర్ సిటిజన్ చట్ట ప్రకారం సంరక్షణ నిమిత్తం ప్రతి నెలా రూ.15 వేలను కుమారుడు ఆమెకు చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. భూమి అక్రమ విక్రయానికి సంబంధించి అప్పట్లో సహకరించిన తహసీల్దార్, వీఆర్వోలపై చర్యలతోపాటు రమాదేవి బతికి ఉండగానే మరణించినట్లు ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యల నిమిత్తం కలెక్టర్‌కు నివేదించనున్నట్లు ఆర్డీవో లక్ష్మీప్రసన్న తెలిపారు.

# విశాఖలో 189 టన్నుల పశు మాంసం పూడ్చివేత

ఆనందపురం: గోవులను వధించి.. ఆ మాంసాన్ని అక్రమంగా విదేశాలకు ఎగుమతి చేస్తున్న అంతర్జాతీయ రాకెట్‌ను విశాఖపట్నం సిటీ పోలీసులు ఛేదించారు. మొత్తం 189



టన్నుల మాంసాన్ని సీజ్ చేసి, కీలక నిందితులను అరెస్టు చేసినట్లు విశాఖ–1 డీసీపీ మణికంఠ మీడియాకు వెల్లడించారు. దేశవ్యాప్తంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ప్రధాన పోర్టుల్లో తనిఖీలు చేస్తున్న నేపథ్యంలో, పశుసంవర్ధకశాఖకు అందిన ఫిర్యాదుల మేరకు రాష్ట్ర విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆనందపురం పరిధిలోని శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్‌లో తనిఖీలు నిర్వహించారు. అక్కడ విదేశాలకు ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉంచిన మాంసంపై అనుమానం రావడంతో.. శాంపిల్స్‌ను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపారు. ఈ పరీక్షల్లో ఆవు మాంసం, ఎద్దు మాంసం, గేదెమాంసం ఉన్నట్లు తేలింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రధాన నిందితుడైన ఫర్హాన్‌ను అరెస్టు చేశారు. విచారణలో ఇదో పెద్ద రాకెట్ అని తేలడంతో, ప్రధాన సరఫరాదారులైన మన్సూర్ అలీని మహారాష్ట్రలోని లోనావాలో, రషీద్ ఖురేషిని ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌లో అరెస్టు చేశారు. తప్పుడు ఇన్వాయిస్‌లు, ఈ–వే బిల్లులు, హెల్త్ సర్టిఫికెట్లు తయారు చేసి.. విశాఖపట్నం పోర్టు ద్వారా అక్రమంగా పశు మాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు విచారణలో నిందితులు అంగీకరించారు. మిగతా ఆరుగురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. సీజ్ చేసిన మాంసాన్ని పూడ్చేందుకు కోర్టు అనుమతించడంతో.. జీవీఎంసీ, కాలుష్య నియంత్రణ మండలి, పశుసంరక్షణ శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో 189 టన్నుల మాంసాన్ని పూడ్చిపెట్టినట్లు డీసీపీ తెలిపారు.

# రాయదుర్గం కో లివింగ్ హాస్టల్‌లో డ్రగ్స్ దందా



హైదరాబాద్: రాయదుర్గం పరిధిలోని కో లివింగ్ హాస్టల్‌లో డ్రగ్స్ దందా మరోసారి వెలుగు చూసింది. స్థానిక అంజయ్య నగర్‌లోని కో లివ్ గెర్నట్ పీజీలో డ్రగ్స్ దందా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్వోటీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులు, డ్రగ్స్‌ను వినియోగిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి 12 గ్రాముల ఎండీఎంఏ, 7 గ్రాముల ఓజీ కుష్, 6 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సరఫరాదారులను ఏపీకి చెందిన డ్రగ్ పెడ్లర్లు వంశీ దిలీప్, బాల ప్రకాశ్‌గా, వినియోగదారులను హైదరాబాద్‌కు చెందిన మణికంఠ, రోహిత్, తరుణ్‌గా గుర్తించారు. వారికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించిన ఎస్వోటీ పోలీసులు.. నిందితులను రాయదుర్గం పోలీసులకు అప్పగించారు.

# కత్తితో దాడి.. ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన సీఐ

మొదటి పేజీ తరువాయి

కమలానగర్: అనంతపురంలో సీఐపై కత్తితో దాడి చేసిన దేవరకొండ అజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఆదివారం రాత్రి మద్యం మత్తులో నిందితుడు అజయ్.. రాజా అనే యువకుడిపై కత్తితో దాడి చేసి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదుతో సోమవారం ఉదయం ఆకుతోటపల్లి సమీపంలో ఇద్దరు కానిస్టేబుళ్లు ఆటో డ్రైవర్‌తో కలిసి నిందితుడు అజయ్‌ను పట్టుకునేందుకు వెళ్లారు. ఈ క్రమంలో అతడు పోలీసులపైనా దాడికి తెగబడ్డాడు. పోలీసులు తప్పించుకోగా ఆటో డ్రైవర్ బాబాకు గాయాలయ్యాయి. దీంతో రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు వెళ్లగా..అతడిపైనా నిందితుడు దాడి చేశాడు. దీంతో సీఐ ఎడమ భుజంపై గాయమైంది. ఈ క్రమంలో నిందితుడి మోకాలిపై సీఐ రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఆత్మరక్షణలో భాగంగానే కాల్పులు జరపాల్సి వచ్చిందని సీఐ శ్రీకాంత్ వివరించారు. ప్రస్తుతం అనంతపురంలోని ప్రభుత్వాసుపత్రిలో వీరంతా చికిత్స పొందుతున్నారు.

# కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి.. రూ. లక్షల కోట్ల అప్పులు: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు.

పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా? కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారు" అని ఉత్తమ్ విమర్శించారు.

# బీఆర్ఎస్‌కు కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలింది: మంత్రి జూపల్లి

మొదటి పేజీ తరువాయి

"పాలమూరు ప్రాజెక్టు సమస్య గురించి కాదు.. పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ బయటకు వచ్చారు. ఆ ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని పూర్తిచేస్తానని గతంలో ఆయన చెప్పారు. పదేళ్లు పాలించి.. రూ.8 లక్షల కోట్ల అప్పు చేసినా ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాన కాలువలు కూడా పూర్తిచేయలేదు. 2023 ఎన్నికల సమయంలో ఒక మోటార్ ఆన్‌చేసి పాలమూరు ప్రాజెక్టు జాతికి అంకితమన్నారు. నీటి కేటాయింపులు, అనుమతులు లేకుండా ఆ పని చేశారు.

ఈ ప్రాజెక్టు పూర్తికావాలంటే మరో రూ.40–రూ.50వేల కోట్లు కావాలి. పర్యావరణ అనుమతులు తీసుకుంటే మన నీళ్లు మనం వాడుకునే పరిస్థితి ఉంటుంది. సాగుకు కాదు.. తాగునీటి కోసమని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పనులు మొదలుపెట్టవచ్చని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇరు రాష్ట్రాలకు కలిపి 811 టీఎంసీలు అని విభజన చట్టంలో ఉంది. నదీ పరివాహక ప్రాంతం ఉన్నంత మేరకు నీటి కేటాయింపులు జరగాలి. రాష్ట్రానికి 299 టీఎంసీలు చాలు.. 512 టీఎంసీలు ఏపీ వాడుకోవాలని పదేళ్లు వదిలేశారు" అని జూపల్లి విమర్శించారు.

ఆ రెండు పార్టీలు కలిసి పనిచేశాయి

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, భాజపా కలిసి పనిచేశాయని జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆ రెండు పార్టీలు కలిసినా మూడింట ఒక వంతు సీట్లు కూడా వారికి రాలేదని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు రెఫరెండం అని ఇటీవల కేటీఆర్ చెప్పారని గుర్తుచేశారు. ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆరోపణలు తప్పు అని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు.

# యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి– బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు.

# ఏపీలోని 7 సెకండరీ ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ యంత్రాలు: మంత్రి సత్యకుమార్

మొదటి పేజీ తరువాయి




దీని ద్వారా గర్భస్థ శిశువుల్లో లోపాలు గుర్తించే అవకాశం కలుగుతుందన్నారు. " ఒక్కో టిఫా స్కానింగ్ యంత్రానికి రూ.30.48 లక్షల వ్యయం అవుతోంది. పార్వతీపురం, అనకాపల్లి, నర్సీపట్నం, తుని, నందిగామ, ఒంగోలు, తెనాలి ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నాం. జనవరి నుంచి గర్భిణిలకు పూర్తి స్థాయిలో స్కానింగ్ సేవలు అందిస్తాం" అని సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన వాజ్‌పేయీ: రామ్మోహన్‌నాయుడు

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు నిరంతరం సేవ చేయాలని చెప్పి.. చేసి చూపించిన వ్యక్తి వాజ్‌పేయీ. అందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తే మంచి సేవ చేయొచ్చని నిరూపించిన నేత ఆయన. అణు పరీక్షలు చేస్తే భారత్‌పై ఆంక్షలు విధిస్తామని ఇతర దేశాలు హెచ్చరించినా ధైర్యంగా నిలబడ్డారు. మా దేశానికి ఏం కావాలో మేం నిర్ణయించుకోగలమని స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను పెట్టిన ఘనత ఆయనది. దేశంలోని మిగతా ప్రాంతాలతో సమానంగా అక్కడ కూడా అభివృద్ధి చేశారు. చంద్రయాన్‌కు వాజ్‌పేయీనే పునాది వేశారు. ఆయనతో సీఎం చంద్రబాబుకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. రోడ్లు, ఐటీ రంగాల్లో అప్పట్లో వీరిద్దరూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా ఈనెల 25న అమరావతిలో ఆయన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించనున్నారు" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతో నిండిన ప్రపంచాన్ని నిర్మిద్దాం: గురుదేవ్

మొదటి పేజీ తరువాయి

అక్కడ దౌత్యవేత్తలు, ఉన్నతాధికారులు గురుదేవ్ నేతృత్వంలో జరిగిన ప్రత్యక్ష ధ్యానంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఈ సాధన భారత్‌లోని పలు నగరాలు, గ్రామాల నుంచి ఆఫ్రికా, యూరప్, ఆసియా, అమెరికాలు, ఆస్ట్రేలియా వరకు ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది.

ధ్యానం, ఊహ, విజువలైజేషన్ మధ్య తేడాను గురుదేవ్ స్పష్టంగా వివరించారు. "ధ్యానం పేరుతో మనం చాలా ఊహలు చేస్తుంటాం. అది మరింత శ్రమకు దారితీస్తుంది. చాలా యాప్‌లు ఊహించమంటాయి. కానీ, ఊహించడం ధ్యానం కాదు. దృష్టిని లోపలికి తీసుకురావడం సరే. కానీ ఉద్రిక్తత లేకుండా వదిలేయడమే అసలైన రహసం. ధ్యానం చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయి. కానీ, వాటి లక్ష్యం ఒక్కటే. నీకు నువ్వుగా ఉండటం. కేవలం ఉండటం మాత్రమే" అని గురుదేవ్ అన్నారు.

భారీ ర్యాలీలు లేదా ఉత్సవాల్లా కాకుండా ఈ కార్యక్రమం ప్రత్యేకత పంచుకున్న నిశ్శబ్దం, సామూహిక స్థిరత్వంలో ఉంది. 60కిపైగా దేశాల నుంచి విద్యార్థులు, రైతులు, ఖైదీలు వంటి విభిన్న వర్గాల ప్రజలను ఇది ఏకం చేసింది. ప్రపంచ ధ్యాన దినోత్సవానికి ముందుగా గ్యాలప్, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కలిసి ప్రకటించిన ధ్యానం, వెల్‌బీయింగ్‌పై ప్రపంచంలోనే తొలిసారి నిర్వహిస్తున్న అధ్యయనం ఈ ఉద్యమానికి మరింత బలం చేకూర్చింది. ఈ సహకారంలో భాగంగా గ్యాలప్ వరల్డ్ పోల్‌లో ధ్యానానికి సంబంధించిన కొత్త ప్రశ్నలను చేర్చనుంది. దీని ద్వారా ధ్యానం భావోద్వేగ ఆరోగ్యం, జీవన మూల్యాంకనం, సామాజిక శ్రేయస్సుతో ఎలా సంబంధం కలిగి ఉందో డేటా ఆధారితంగా విశ్లేషించవచ్చు. ఇంత పెద్ద స్థాయిలో ఇలాంటి డేటాసెట్ ఇప్పటివరకు లేదు. గ్యాలప్ తాజా పరిశోధనల ప్రకారం.. ఒత్తిడి, ఆందోళన వంటి ప్రతికూల భావాలు ప్రపంచవ్యాప్తంగా ఇంకా అధిక స్థాయిలోనే ఉన్నాయి. ఇది మానసిక ఆరోగ్యానికి విస్తృతంగా అమలు చేయగల పరిష్కారాల అవసరాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఐరాస వేదికపై గురుదేవ్ చెప్పినట్లుగా.. 'ధ్యానం ఇక విలాసం కాదుబీ అది ఒక అవసరం' అనే భావన ఇప్పుడు దౌత్య వేదికల నుంచి సామాన్య ప్రజల వరకు ప్రతిధ్వనిస్తోంది'. ఈ అధ్యయనానికి సంబంధించిన ప్రపంచ స్థాయి ఫలితాలు 2026 డిసెంబరులో వెలువడనున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ప్రజా విధానాలు, విద్యా రంగం, ఉద్యోగ ప్రదేశాల్లో వెల్‌బీయింగ్ కార్యక్రమాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

"కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలి" అని పవన్ పేర్కొన్నారు.ద

# జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేం: హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ భవనాలకు నిధుల కేటాయింపు

మొదటి పేజీ తరువాయి

అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 103.96 కోట్లు కేటాయించిందని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశం నిర్ణయాలను ఆయన వెల్లడించారు. క్వాంటం పరికరాలు రానున్న నేపథ్యంలో 43 వేల చదరపు అడుగుల్లో రెండు భవనాలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారుల నివాసాల ఇంటీరియర్ పనులకు రూ. 109 కోట్లు, సీఆర్డీఏ పాలనా వ్యయాలకు రూ. 100 కోట్లు కేటాయించామన్నారు. శాఖమూరులో ఆయుష్ యూనివర్సిటీకి 23.127 ఎకరాలను 60 ఏళ్ల పాటు నామమాత్రపు లీజుకు ఇచ్చామని, వారు రూ. 750 కోట్లు వెచ్చించనున్నారని తెలిపారు. రాజధానిని వరద ముంపు నుండి కాపాడేందుకు నెదర్లాండ్స్ సహకారంతో 6 రిజర్వాయర్లు, కెనాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదనపు వరద నీటి తరలింపునకు రూ. 443.76 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. జోన్ 8 అభివృద్ధి పనులకు రూ. 1,358 కోట్లు మంజూరు చేశామని, జరీబు భూములపై రైతుల అపోహలు తొలగించేందుకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. 2014 నాటి శాటిలైట్ చిత్రాల ఆధారంగా జరీబు భూములపై తుది నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు.

# వల్బాపూర్ గ్రామంలో నూతన పాలకవర్గం ఘన ప్రమాణ స్వీకారం

**●సర్పంచ్‌గా పొనగంటి శ్వేత ప్రమాణ స్వీకారం**

ఎల్కతుర్తి డిసెంబర్ 22 (జనసముద్రం)

వల్బాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహభరిత వాతా వరణంలో జరిగింది. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా పొనగంటి శ్వేత, ఉప సర్పంచ్‌గా అంబాల అనిల్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు. గ్రామ పాలన అధికారి పి.ఎస్. నవీన్ రెడ్డి నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వార్డు సభ్యులు..పోతిరెడ్డి కుమార స్వామి,అంబాల రేణుక,ఊదర శ్రీను,అంబాల రాధ,అంబాల కిషోర్,అంబాలకరుణ,అంబాల సునిత,అంబాలనాగరాజ, ముక్క లావణ్యప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ పొనగంటి శ్వేత మాట్లాడుతూ...






గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సహకారంతో పారదర్శకమైన పాలన అందిస్తామని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.గ్రామ సమస్యలను ప్రజలతో కలిసి చర్చించి పరిష్కరిస్తామని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా పాలన సాగిస్తామని నూతన పాలకవర్గం హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమం గ్రామంలో కొత్త ఆశలు, అభివృద్ధిపై నమ్మకాన్ని కలిగించిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నూతన పాలక వర్గం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాజ్పూర్ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన ర్యాకల సంతోషి శ్రీనివాస్

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలం లోని తాజ్పూర్ గ్రామ సర్పంచ్ గా ర్యాకల సంతోషి శ్రీనివాస్ సోమవారం పదవి బాధ్యతలను చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల గ్రామ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థుల చేత ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాజ్పూర్ గ్రామ సర్పంచ్ గా ర్యాకల సంతోషి శ్రీనివాస్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోషి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి



కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. తాజ్పూర్ గ్రామాన్ని సభ్యుల సహకారంతో అభివృద్ధి సంక్షేమం మౌలిక వసతుల కల్పనలో ప్రతి పైసా పారదర్శకంగా ఉండే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో రహదారులు శిథిలావస్థకు చేరిన వాటిని నూతన డ్రైనేజీ నిర్మాణం విద్య ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ తాగునీరు విద్యుత్ మెరుగుపరిచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ముందు వరుసలో వుండే విధంగా కృషి చేస్తానని అన్నారు bi.అనంతరం



గ్రామపంచాయతీ సిబ్బంది శానిటేషన్ సిబ్బందికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు మెంబర్లు పల్లెపాటి కృష్ణ, మహమ్మద్ గాలిబియాకుబ్, బొమ్మురు రామకృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాల్రాజ్, బిట్కూరి మహేష్ ఓరుగంటి మహేష్, మానస నాగరాజ్ ఎస్కే హైమత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్ధంపల్లి గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన శిగ నరేష్ గౌడ్

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

బీబీనగర్ మండలం ముగ్ధంపల్లి గ్రామ సర్పంచిగా శిగ నరేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం సందర్భంగా గ్రామ సెక్రెటరీ శైలజ గారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ మాట్లాడుతూ ముగ్ధంపల్లి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఈరోజు సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది గ్రామ అభివృద్ధి పారదర్శక పాలనతో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తాను మరియు గ్రామంలో ఉన్న అనేక సమస్యలన్నిటిని నా దృష్టిలో ఉంచుకొని అంచలవారిగా ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తానని గ్రామంలో ఉన్న అన్ని




రాజకీయ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల నాయకులు మరియు గ్రామ పెద్దలు అందరి ఆశీర్వాదం అందరి సహాయ సహకారాలు నాకు ఎప్పటికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూను, గ్రామ అభివృద్ధి కొరకు స్థానిక శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు జిల్లా మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి పరస్థానని



అన్నారు గ్రామంలో ప్రతి పౌరుడు ఎలాంటి సమస్య ఉన్న గాని నాకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఫోను ద్వారా గాని తెలిపిన వెంటనే నేను మీ దగ్గర ఉండి సేవకునిగా పనిచేస్తానని భగవంతుని సాక్షిగా ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న అందరూ సమక్షంలో నేను తెలియజేస్తున్నానని అన్నారు ఉపసర్పంచ్ శెట్టి సోని వార్డు మెంబర్లు ఎంజాల వెంకటేష్ మట్ట గోపికృష్ణ గౌడ్ ఎర్ర ప్రసన్న రెడ్డి గోరుగంటి శంకర్ వడ్ల కొండ బాలకృష్ణ పాదం రాధిక బండారి సురేష్ గ్రామ సెక్రెటరీ శైలజ గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది

## పోతిరెడ్డి పేట గ్రామ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన మంతెన సుమలత

**●అభినందనలు తెలియజేసిన గ్రామాభివృద్ధి కమిటీ**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ డిసెంబర్22

సోమవారం రోజు హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామ సర్పంచిగా మంతెన సుమలత సురేందర్, ఉప సర్పంచ్ గా బోల్లె వేణి అజయ్, వార్డు సభ్యులు గా ఎడ్ల కుమార్, ఎలుక పెల్లి సాలయ్య, ఎడ్ల ప్రియాంక, దేవు నూరి లక్ష్మి, గుజ్జుల శ్రీకాంత్, చింతరాజు, కంకణాల కుమారస్వామి,జూపాక కళ్యాణి, చెన్నోజు స్వరూప, నూతనంగా బాధ్యతలు స్వీకరించినారు. అనంతరము నిర్మాణ దశలో ఆగిపోయిన గ్రామపంచాయతీ భవనాన్ని వారు సందర్శించి ఇట్టి నిర్మాణ దశలో ఆగిపోయిన గ్రామ పంచాయతీ భవన



నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని వారు తెలియజేసినారు .బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామాభివృద్ధి పట్ల స్పందించిన గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యులను గ్రామాభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షుడు ,దేవునూరి కిరణ్ ప్రధాన కార్యదర్శి కంకణాల పరుశరాములు ,మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, మాజీ ఎంపీటీసీలు నరుకుడు సామెల్ మంతెన శ్రీనివాస్ ,దేవు నూరి బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, గూళ్ళ శ్రీనివాస్, మామిడి రమేష్, బైరెడ్డి సంపత్ రెడ్డి, గోలి రంగారెడ్డి, పొడి శెట్టి రాజ్ కుమార్, కొండూరి కిరణ్ ,మేకల ప్రసన్న కుమార్ రెడ్డి, కొండూరి ప్రదీప్, చందుపట్ల రాజమౌళి ,కంకణాల కనకయ్య, ఎడ్ల సుమన్, చింత స్వామి, తదితరులు అభినందిస్తూ ఇదే స్ఫూర్తి తోటి గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేయాలని కోరినారు .పోతిరెడ్డి పేట గ్రామ అభివృద్ధి కొరకు గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ నిరంతరం కృషి చేస్తూ మన గ్రామాన్ని జిల్లాలోనే ఒక ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించినారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి ,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 22, 2025:

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్య పెంపొందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత అందించి మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రమాణ స్వీకారోత్సవం తురక కాశినగర్ గ్రామ పంచాయతీ

(జనసముద్రం న్యూస్ 22 డిసెంబర్ 2025)

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తురక కాశి నగర గ్రామంలో జరిగిన ఎన్నికలలో సర్పంచ్ గా గెలుపొందిన షేక్ సాదియా షేక్ హుస్సేన్ ఉప సర్పంచ్ అంజుమ్ సయ్యద్ హుస్సేన్ గౌరవనీయ వార్డ్ మెంబర్స్ ఈ శుభ సందర్భానికి విచ్చేసిన చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం ప్రజాసేవ లక్ష్యంగా గ్రామాభివృద్ధికి అంకిత భావంతో బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంలో సర్పంచి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అందరి సహకారంతో గ్రామం అభివృద్ధి కొరకై నా వంతు నేను కృషి చేస్తాను అని ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది గ్రామ పెద్దలు సయ్యద్ అలీ తదితరులు పాల్గొనడం జరిగింది.



## నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన జక్కా రాఘవేందర్ రెడ్డి

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరిమండలం నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచిగా జక్క రాఘవేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమం సందర్భంగా గ్రామ సెక్రెటరీ గారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఈరోజు సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది గ్రామ అభివృద్ధి పారదర్శక పాలనతో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తాను మరియు గ్రామంలో ఉన్న అనేక సమస్యలన్నిటిని నా దృష్టిలో ఉంచుకొని అంచలవారిగా ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తానని గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల నాయకులు మరియు గ్రామ పెద్దలు అందరి ఆశీర్వాదం అందరి సహాయ సహకారాలు నాకు ఎప్పటికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూను, గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు ఎలాంటి సమస్య ప్రత్యక్షంగా గ ఫోను ద వెఅందరూ సమక్షంలో నేను తెలియజేస్తున్నానని అన్నారు గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగిందిలి





## రామయపల్లి సర్పంచ్ గా రేణుక ప్రమాణ స్వీకారం

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, డిసెంబర్ 22, మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట మండలం రామాయపల్లి గ్రామ సర్పంచిగా బగనోల్ల రేణుక తిరుపతి సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ నీల వాని,5వార్డు సభ్యులతో ప్రమాణం చేయించారు. గ్రామ అభివృద్ధిలో ప్రత్యేక దృష్టి సాధిస్తామని ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేచేస్తామని నూతన పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రజలు యువకులు పాల్గొన్నారు.



# బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా మ్యాథమెటిక్స్ డే"

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 22**

మహబూబాబాద్ పట్టణ పరిధిలోప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ఈరోజు శ్రీనివాస రామానుజ%శీ% జయంతిని పురస్కరించుకుని జాతీయ మ్యాథమెటిక్స్ డే ను ఎన్ఎస్ఎస్ (ఎన్ ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ... గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన సేవలు, గణిత శాస్త్రం యొక్క విలువలను, హేతుబద్ధతను, కౌశల్యాలను విశ్వవ్యాప్తం చేసినందుకు గాను, మారుతున్న సమాజంలో గణితం యొక్క ఆవశ్యకతను చాటి చెప్పిన మహనీయుడు శ్రీనివాస రామానుజమ్ అని కొనియాడారు. శాస్త్ర సాంకేతిక రంగం, కంప్యూటర్ రంగం, గణితంతో ముడిపడి ఉందని, తార్కిక ఆలోచన ,సమస్య పరిష్కార సామర్థ్యం, సంఖ్యలు, ఆకారాలు, నమూనాల



ద్వారా ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, జీవితంలో వచ్చే సమస్యలను తార్కికంగా ఆలోచించి పరిష్కారాన్ని చూపే ప్రాథమిక భాష గణితమని, విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని పెంచుకొని శాస్త్రీయ దృక్పథాన్ని ఏర్పరచుకొని మంచి జీవితాన్ని పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు బోడ స్వరూపను కళాశాల విద్యార్థుల సమక్షంలో సన్మానించారు. అలాగే కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు ఎం కుమార్



ఎంపీసీ, బైపిసి విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ నోట్స్ ను అందజేయగా ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 & 2 ప్రోగ్రాం ఆఫీసర్లు జే. స్వాతి, చొప్పరి శ్రీనివాస్, అధ్యాపకులు సాదిక్ అలీ, పర్వీన్ బేగం, నవీన్, బి శ్రీను, భార్గవి ,సరిత, సురేందర్, సృజన, పూర్ణిమ, శ్రవణ్, బుడమ రవి, సత్యనారాయణ, కళావతి పాల్గొన్నారు.

# మన్నెవారు పంపు సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన బోయినీ కళా పాండు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి మండలం లోని మన్నె వారు పంపు గ్రామ సర్పంచ్ గా బోయినీ కళా పాండు సోమవారం పదవి బాధ్యతలను చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఇటీవల గ్రామ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థుల చేత ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నె వారు పంపు గ్రామబోయినీ కళా పాండు సర్పంచ్ గా ఉప సర్పంచ్ గుండ్ల మంగరాణి వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ బోయినీ కళా పాండు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.



మన్నెవారు పంపు గ్రామాన్ని సభ్యుల సహకారంతో అభివృద్ధి సంక్షేమం మౌలిక వసతుల కల్పనలో ప్రతి పైసా పారదర్శకంగా ఉండే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో రహదారులు శిథిలావస్థకు చేరిన వాటిని నూతన డ్రైనేజీ నిర్మాణం విద్య ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ తాగునీరు విద్యుత్ మెరుగుపరిచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా



ముందు వరుసలో వుండే విధంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది శానిటేషన్ సిబ్బందికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గంగాదేవి వెంకటేశం మెడబోయిన లక్ష్మణ్ తేజ జంపేష్ రజిత రామకృష్ణారెడ్డి బోయిని గణేష్ మెడ బోయిన అందాలు గ్రామ సెక్రెటరీ వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

# నందిగామ మార్కెట్ యార్డ్ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు.

- **రైతుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం అందుబాటులో ఉండాలి.**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 22,**

సోమవారం నాడు నందిగామ మార్కెట్ యార్డ్ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి పిట్టల శ్రీదేవి, వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, పాలకవర్గానికి తంగిరాల సౌమ్య గారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ,



చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అనుసంధానంగా నేషనల్ హైవేపై నందిగామ మార్కెట్ యార్డు ఉండటం రైతులకు ఎంతో సౌకర్యంగా ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలకవర్గ సభ్యులు ఎప్పటికప్పుడు రైతుల సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అధికారులతో సమన్వయం కలిగి పని చేస్తూ, రైతాంగానికి అవసరమైన సౌకర్యాలు, మౌలిక వసతులు మెరుగుపడేలా కృషి చేయాలని



కోరారు. రైతులు నేరుగా తమ సమస్యలను చెప్పుకునేలా పాలకవర్గం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, మార్కెట్ యార్డు అభివృద్ధికి సమిష్టి బాధ్యతతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, రైతు నేతలు,అధికారులు, పాలకవర్గ సభ్యులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 22**

స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో సోమవారం ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మ్యాథమెటిక్స్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు గారు, డైరెక్టర్ సిహెచ్. చందు గారు రామానుజన్ గారి చిత్రపటానికి




పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థుల చేత రూపొందించబడిన వివిధ మాథ్స్ ప్రాజెక్టులను ప్రదర్శించగా, విద్యార్థుల సృజనాత్మకతకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు గారు, గణిత విభాగాధ్యాపకులు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిల్లలు గణిత సంబంధిత పజిల్స్, మోడల్స్, పోస్టర్లు మరియు చార్టుల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించి, రామానుజన్ గారి విజయాలు తమకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రిన్సిపల్ , డైరెక్టర్,అండ్ వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ, "రామానుజన్ గారి గణితంలో చేసిన కృషి ప్రపంచవ్యాప్తంగా భారతీయుల ప్రతిభకు ప్రతీకగా నిలిచింది. విద్యార్థులు అలవర్చుకోవాలని కోరారు.

## సర్పంచ్ అనే నేను.....

**కొలువుదీరిన నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం**

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, డిసెంబర్ 22, మెదక్ జిల్లా:**

చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామ సర్పంచ్ బండారు నాగభూషణం, ఉప సర్పంచ్ బర్మల రాజు, 8వార్డుల సభ్యులను సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మి ప్రవీణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామ అభివృద్ధిలో ప్రత్యేక దృష్టి పెడుతానని, గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాడినికి తన వంతు కృషి చేస్తామని



నూతన పాలకవర్గ సభ్యులు తెలిపారు. అనంతరం
ఇటీవల గ్రూప్-3 లో వైద్యఆరోగ్య శాఖ లో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ముంద్రాతి మధు, ప్రైవేట్ సర్వేయర్ గా లైసెన్సు పొందిన గిరుకాల అరవింద్ లను నూతన పాలక వర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ముంద్రాతి మధుని ఆదర్శముగా తీసుకొని యువత కష్ట పడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని సర్పంచ్ బండారు నాగభూషణం యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, మాజి సర్పంచ్ మీన రవీందర్, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్,గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి (కాకా) సేవలు చిరస్మరణీయం ,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 22, 2025:**






పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి లోక్ సభ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి( కాకా )అందించిన సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి11వ వర్ధంతి వేడుకలలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి లతో కలిసి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహనీయులు ఆచరించిన మార్గాన్ని అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

# వరాహావతారరూపంలో శ్రీరాముని దర్శించుకున్న భక్తులు.

**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 22 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

వైకుంఠ ఏకాదశి దశావతార మహోత్సవాల సందర్భంగా 3వ రోజు సోమవారం భద్రాచలంలో భక్తులు వరాహావతారాన్ని దర్శించి ధన్యులయ్యారు జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి జేజేలు పలికారు.




# ఏటిగడ్డ తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు, గుడుంబా తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు:

**మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి చెన్నసముద్రం న్యూస్ డిసెంబర్ 22**

మహబూబాబాద్ పట్టణ పరిధిలోని ఏటిగడ్డ తండాలో గుడుంబా స్థావరాలపై మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. తండా శివారులో గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నారని తెలుసుకొని ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ తనిఖీల్లో తండావాసి ఐన బానోత్ మోహన్, తండ్రి ఈర్య అనే వ్యక్తి



దగ్గర 5 లీటర్ల తయారుచేసిన గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని మరియు 200 లీటర్ల బెల్లం పానకాన్ని , సామగ్రిని ధ్వంసం చేశారు. అనంతరం తండావాసులతో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా అమ్మేవారిపై నిరంతరం నిఘా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో టౌన్ ఎస్ ఐ టీ. ప్రశాంత్ బాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది రాంబాబు, రఘురామ్, సురేష్ లు పాల్గొన్నారు.

# ఏడుజర్లపల్లి సర్పంచ్‌గా అట్టం మమత ప్రమాణ స్వీకారం - మారుమూల పల్లెలో బిజెపి సర్పంచ్ విజయం.

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం, వాజేడు మండలం, ఏడుజర్లపల్లి పంచాయతీ సర్పంచ్‌గా బీజేపీ అభ్యర్థి అట్టం మమత ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, కుంజా సంతోష్ హాజరై నూతన సర్పంచ్‌ను సన్మానించారు.




ఈ సందర్భంగా సర్పంచ్ అట్టం మమత మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యల పరిష్కారం, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో ఎడ్లర్లపల్లి పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ వాజేడు మండల అధ్యక్షుడు జగపతి, నాయకులు రామ్ కిషోర్, వెంకటాపురం మండల అధ్యక్షుడు రామ్ శేఖర్, నాయకులు నిఖిల్, బోడెబోయిన నాగేశ్, కంపెల్ల ప్రి?కర్, రామెల్ల నవీన్, గుమ్మల రామకృష్ణ, అంకెనబోయిన రామూర్తి, చెన్నై సతీష్, కారమ్ రాజు, గౌరారపు గణేష్, ఉప్పల రామకృష్ణ, చితమట రాజు, కుమారి, తోట నవీన్, గారా నాగేంద్రబాబు, గెలిచిన వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిలుగుల గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన గణ బోయిన సృజన





**ఎల్కతుర్తి డిసెంబర్ 22 (జనసముద్రం)**
ఎల్కతుర్తి మండలంలోని జిలుగుల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు సోమవారం బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ గా గణబోయిన సృజన, ఉప సర్పంచ్ గా పెద్ది శ్రీపాల్ రెడ్డి, అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. జిలుగుల గ్రామ పంచాయితీ కార్యదర్శి రావుల సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గ్రామస్తులు ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వార్డు సభ్యులు, పెద్ది శోభారాణి, రావుల రాధిక, తౌటం తిరుపతి, బొమ్మగాని కీర్తన, ఇల సాగరం ప్రశాంత్, కుక్కల సరిత, ఆరెపల్లి రమేష్ , ఆరేపల్లి శ్రీనివాస్, కింసారపు నీతి,ప్రమాణ స్వీకారం అనంతరం, సర్పంచ్ సృజన,ఉప సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని ప్రజల సహకారంతో పారదర్శకమైన పాలన అందిస్తామని తెలిపారు. త్రాగునీరు పారిశుధ్యం రహదారులు వీధి దీపాలు పేదల సంక్షేమం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. గ్రామ సమస్యలను ప్రజలతో కలిసి చర్చించి పరిష్కరిస్తామని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా పాలన సమగ్ర గ్రామాభివృద్ధి ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా పాలన సాగిస్తామని నూతన పాలకవర్గం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్, గూటం జోగి రెడ్డి, రావుల రమేష్, బోల్లెద్ల సమ్మిరెడ్డి, ముచ్చ బుచ్చిరెడ్డి, కుక్కల ఎర్రయ్య, ఇరిగేసి సంపత్ రావు, రావుల గుండయ్య, గ్రామపంచాయతీ కారోబార్ ఎండి హైమద్ పాషా, గ్రామ పెద్దలు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం రోజే వాటర్ ప్లాంట్ ప్రారంభం



**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, డిసెంబర్ 22, జిల్లా:**
చిన్న శంకరంపేట మండలం, మాదూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా గుడికాడ దివ్య భారతి లింగ గౌడ్ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలు చేపట్టిన రోజే గుడికడి దివ్యభారతి ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారు. ఓ ఫౌండేషన్ సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆమె సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ తన సొంత నిధులతో ఐదేళ్లపాటు ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు చేపడుతానని గ్రామ ప్రజలందరికీ త్రాగునీరు ఉచితంగా అందిస్తానని ప్రకటించారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి ,

- **తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**
- **జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్**






**డిసెంబర్ 22, 2025: తెలంగాణ**
రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బి.ఎల్.ఓ. ల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి లేని బి.ఎల్.ఓ. లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వివేకానందలో ఆకట్టుకున్న మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మొహమ్మద్ అఫ్రూస్ డిసెంబర్ 22 :**



మెట్ పల్లి పట్టణంలోని వివేకానంద హైస్కూల్ లో సోమవారం నిర్వహించిన మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది. సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు పలు గణిత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ ద్వారా గణితాన్ని ఆసక్తికరంగా, సులభంగా, నిజ జీవితంలో దాని ప్రాముఖ్యతను చూపించడానికి అవకాశం చిక్కిందని అన్నారు. ఇలాంటి ప్రదర్శనల వల్ల గణితం పట్ల విద్యార్థులకు మరింత ఆసక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీహరి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి,

- **రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22**
మహబూబాబాద్ జిల్లా లో
రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బి.ఎల్.ఓ. ల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి సాధించాలని కలెక్టర్ సూచించారు,
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని మండలాల తహసీల్దారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భీమారం గ్రామ సర్పంచ్ గా ఉష్క మల్ల విజయలక్ష్మి-పున్నం చందు బాధ్యతలు స్వీకరణ,,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 22:**



భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన ఉష్కమల్ల విజయలక్ష్మి-పున్నం చంద్ సోమవారం రోజున భీమారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు, భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి మాట్లాడుతూ భీమారం గ్రామపంచాయతీ మంచిర్యాల జిల్లాలోని అతిపెద్ద గ్రామపంచాయతీ అని, ప్రజలు మాపై నమ్మకంతో ఓటు వేసి ఇంత పెద్ద బాధ్యతను తమపై పెట్టారని, నూతనంగా ఎన్నికైన 14 మంది వార్డు సభ్యుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు

# జెసిఎం చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
పట్టణంలోని జెసిఎం చర్చిలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను, సోమవారం ఘనంగా నిర్వహించారు. యేసు క్రీస్తు సర్వమానవ్వాలి రక్షణ కొరకై, దేవుడే భూమి మీదకి దిగి వచ్చిన రోజే క్రిస్మస్ పండగ అని జెసిఎం వ్యవస్థపాక అధ్యక్షులు పాస్టర్. హనోక్ దైవ సందేశము అందించారు. క్రిస్మస్ వేడుకలో కడారి సుమలత అమ్మ ఆధ్వర్యంలో క్రైస్తవులకు క్రొత్త బట్టలు అందజేశారు. కార్యక్రమంలో మాచర్ల అనిల్ కుమార్, కొత్తపెల్లి కుమార్, ఆశిష్, ధీరజ్, జీవన్, శామ్యూల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

- **గణితం సబ్జెక్టును కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలి**





**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 22 డిసెంబర్**
కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ముందుగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
తదనంతరం"గణిత ల్యాబ్" లో విద్యార్థులు తయారు చేసిన బోధనా సామాగ్రిని, కృత్యాలను, ప్రయోగాలను తరగతి వారీగా పరిశీలన చేశారు. గణిత సబ్జెక్టును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితేనే సులభతరంగా ఉంటుందని విద్యార్థులకు సూచించారు.ప్రతిరోజు నిత్య జీవితం గణితం తో ముడిపడి ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ గణిత సబ్జెక్టును నిజ జీవితంలోకి అన్వయించుకొని శాస్త్రవేత్తల జీవితాలను ఆదర్శంగా తీసుకొని జీవితంలో నూతన ఆవిష్కరణలు చేపట్టాలని కోరారు. సమస్య ఎక్కడ ఉంటుందో సాధన కూడా అక్కడే ఉంటుందని సమస్యకు అనుగుణంగా సాధన, కృషి చేస్తేనే పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులతో పాటు గణిత ఉపాధ్యాయ సిబ్బంది శ్రీనివాస్, జ్యోతి, రాం.రాజయ్య, తోటి సహచర ఉపాధ్యాయులు యం. సంతోష్ కుమార్,పి.చంద్రశేఖర్, వెంకటరెడ్డి, ఎం.స్వామి,పి.పద్మ, జి.శైలజ, త్రివేణి,ఎల్లయ్య, తిరుమల, స్వరూప,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలంపల్లి సర్పంచ్ గా దర్శనాల ప్రమీల-రమేష్ ప్రమాణ స్వీకారం,,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22:**




భీమారం మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా దర్శనాల ప్రమీల-రమేష్ సోమవారం పోలంపల్లి రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు, పోలంపల్లి సర్పంచ్ దర్శనాల ప్రమీల-రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు, పోలంపల్లి గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కామెర నరేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు

# భారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
మండలంలోని కొలిమికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన చొక్కళ్ల తిరుపతి, ఉపసర్పంచ్ పంజాల లక్ష్మణ్ గౌడ్, పాలకవర్గ సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారి ఆధ్వర్యంలో నేడు భారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారి సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి అర్హులకు అందించాలని అభివృద్ధి విషయంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ చేసి వృద్ధుడి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ హెూం గార్డ్:అభినందించి రివార్డ్ అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి స్పృహ కోల్పోగా, అతనికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ హెూం గార్డ్ చంద్రశేఖర్ ను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు శాలువతో సన్మానించి రివార్డును అందజేశారు.



వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద ఆగి ఉన్న ఆటో వద్ద నిలబడి ఉన్న రఫీ వయస్సు 60 సంవత్సరాలు గల వృద్ధుడిని ఒక ద్విచక్రవాహనం వచ్చి ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే రఫీ స్పృహ కోల్పోయాడు. కాగా, అక్కడే డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ హెూమ్ గార్డ్ చంద్రశేఖర్ గమనించి రఫీకి సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడారు. అనంతరం రఫీ యొక్క కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అతడిని అంబులెన్స్ లో ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ మరియు ప్రథమ చికిత్సలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం ద్వారా నేర్చుకున్న విషయాలు పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఒక మనిషి ప్రాణాన్ని కాపాడడం ద్వారా ఇలాంటి కార్యక్రమాలు ఆవశ్యకతను మరింత తెలియజేస్తున్నాయని ఎస్పి గారు అన్నారు. సిపిఆర్ ద్వారా ప్రాణాలు కాపాడిన హెూం గార్డ్ చంద్రశేఖర్ ను జిల్లా ఎస్పీ గారు శాలువతో సన్మానించి రివార్డును అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## అఖిలభారత కరివెన బ్రాహ్మణ అన్నదానసత్రం అధ్యక్షులు డా!! ఎన్.కె శ్రీనివాస్ గారిని సత్కరించిన భక్త రామదాసు గారి వారసులు కంచర్ల. వెంకటరమణ.

**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 22 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

కాశి, రామేశ్వరం, శ్రీశైలం, తిరుమల తిరుపతి, యాదగిరిగుట్ట, భద్రాచలం, షిర్డీ మొదలగు ప్రముఖ పుణ్యక్షేత్రాలలో బ్రాహ్మణ భక్తుల వసతి మరియు భోజన సౌకర్యం కొరకు అఖిల భారతీయ బ్రాహ్మణ సత్రాలు నిర్మించి బ్రాహ్మణ భక్తులకు అన్నదానం నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కరి వెన బ్రాహ్మణ సత్రం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎన్ కె శ్రీనివాస్ గారిని భక్త రామదాసు గారి 11వ తరం



వారసులు శ్రీ కంచర్ల. వెంకటరమణ హైదరాబాదులో ఘనంగా సత్కరించారు.

భారత దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో బ్రాహ్మణ సత్రాలు ఏర్పాటు చేస్తూ భద్రాచలంలో బ్రాహ్మణ అన్నదాన సత్రాన్ని నూతనంగా పునర్నిర్మాణం చేస్తున్న సందర్భంగా శ్రీరామ సేవలో పాల్గొంటున్న కరివెన బ్రాహ్మణ సత్రం అధ్యక్షులు డాక్టర్ ఎన్.కె శ్రీనివాస్ గారిని భక్త రామదాసు గారి11 వతరం వారసులు కంచర్ల వెంకటరమణ కరి వెనబ్రాహ్మణ సత్రం అధ్యక్షుల వారిని అభినందిస్తూశాలువాతో ఘనంగా సత్కరించారు.

ఎండ్

## గీతా విద్యాలయంలో జాతీయ గణిత దినోత్సవం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండిలోని గీతా విద్యాలయంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గారి జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిన్నటి రోజున ఘనంగా



జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల మోడల్స్ తో మరియు గణిత సంబంధిత చార్ట్ లతో పాఠశాలకు వచ్చి తోటి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్.లింగారావు మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో మెలకువలు నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా జక్కుల అనిల్ కుమార్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి మండలంలోని ఆర్నకొండ ఉపసర్పంచ్ జక్కుల అనిల్ కుమార్ చొప్పదండి మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైనారు. ఈ మేరకు మండల కేంద్రంలో జరిగిన ఉపసర్పంచ్ ల సమావేశంలో మెజారిటీ సభ్యులు జక్కుల అనిల్ కుమార్ ను అధ్యక్షుడిగా ఎన్నుకోగా, ఆయన ఉపసర్పంచ్ ల సమస్యల పట్ల నిత్యం పోరాటం చేస్తానని అందరినీ కలుపుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



## ప్రజలతో మమేకమై పని చేయాలి

- **ప్రథమ పౌరులుగా గ్రామాభివృద్ధిలో గ్రామపంచాయతీ పాలకవర్గం ముందు ఉండాలి**
- **ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
- **ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

గ్రామ ప్రథమ పౌరులుగా ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. సోమవారం చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా



హాజరైనారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న, ఉప సర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులను సాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించి సర్పంచులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సమస్యలను సర్పంచులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.

## 579 కిడ్నాప్‌లు.. 73 హత్యలు.. రాచకొండ పరిధిలో పెరిగిన నేరాలు..



హైదరాబాద్: రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు పెరిగాయి. 2024లో 28,626 కేసులు నమోదు కాగా.. 2025లో ఈ సంఖ్య 33,040కు పెరిగింది. మహిళలపైనా గత ఏడాదితో పోలిస్తే 4 శాతం అధికంగా నేరాలు నమోదయ్యాయి.

“కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 21,056 కేసులను (78 శాతం) పరిష్కరించాం. 12 కేసుల్లో దోషులకు 20 ఏళ్ల జైలుశిక్ష పడేలా దర్యాప్తు చేశాం. అడ్డగూడూరు పీఎస్ పరిధిలో జరిగిన హత్య కేసులో 17 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై 3,734 కేసులు నమోదు చేశాం. 6,188 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశాం. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.40.10 కోట్లను రిఫండ్ చేశాం.

డ్రగ్స్ రవాణా చేస్తున్న 495 మందిని అరెస్టు చేసి.. రూ.20 కోట్లు విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాం. ఇందులో తెలంగాణకు చెందిన వారు 322 మంది, ఇతర రాష్ట్రాల వారు 172 మంది, ఒక విదేశీయుడు ఉన్నారు. కమిషనరేట్ పరిధిలో 227 ఎన్డీపీఎస్ అనుమానిత షీట్లను తెరిచాం. నాన్‌బెయిలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరేట్‌గా రాచకొండను తీర్చిదిద్దాం” అని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.

వార్షిక నేర గణాంకాలు..

579 కిడ్నాప్ కేసులు, 1224 పోక్సో కేసులు
దోపిడి కేసులు 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీలు 589
వాహనాల చోరీలు 876, సాధారణ చోరీలు 1,161
హత్యలు 73, అత్యాచారాలు 330
వరకట్నం మరణాలు 12, గృహ హింస కేసులు 782

## తిరుమలలో వైకుంఠద్వార దర్శనాలపై ఉన్నతస్థాయి సమీక్ష

తిరుమల: శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలను 10 రోజుల పాటు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. సోమవారం అన్నమయ్య భవన్‌లో మంత్రులు ఆనం, అనిత, అనగాని సత్యప్రసాద్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో వైకుంఠ ద్వార దర్శనాలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తాజాగా సమావేశం వివరాలను ఆనం మీడియాకు వెల్లడించారు. వైకుంఠ ద్వార దర్శానాలకు సీఎం చంద్రబాబు సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.“డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు జరగనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి తితిదే అధికారులు ఇప్పటికే అనేక సమీక్షలు చేశారు. ఆన్‌లైన్ డిప్‌కు 23.64 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా తొలి మూడు రోజులకు 1.89 లక్షల టోకెన్లు జారీ చేశాం. టోకెన్లు పొందిన భక్తులకు దర్శన సమయంతోపాటు వివరాలు తెలిపాం. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. రద్దీ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని తితిదే అధికారులు తెలిపారు. పది రోజుల్లో 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు.. అంటే దాదాపు 90 శాతం సామాన్యులకే కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నాం” అని ఆనం తెలిపారు.

## తొండల గోపవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన షేక్ కన్నాం సాహెబ్ మరియు వార్డ్ మెంబర్లు





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 22,**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆశీస్సులతో గెలిపించుకున్న సందర్భంగా ఈరోజు నూతనంగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైనటువంటి సర్పంచ్ షేక్ కన్నం సాహెబ్ మరియు వార్డు మెంబర్లు ఎంపీడీవో వెంకటేష్ గారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు శ్రీ మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క గార్ల సహకారంతో తొండల గోపవరం పంచాయతీని సమూలంగా పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మధిర మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ వాసిరెడ్డి రమేష్ ,మధిర మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ నల్లమల్ల బాబురావు వాసురెడ్డి రవి సూర్యదేవర వెంకటేశ్వరరావు వాసిరెడ్డి వెంకటరావు తాళ్లూరి రాధా నరెడ్ల వెంకట రెడ్డి చేబ్రోలు కృష్ణ బొబ్బిలా వీర వెంకయ్య వేల్పుల సత్యం వేల్పుల సాంబయ్య మేడేపల్లి మాధవ్ కుడుపుగంటి శ్రీను మాధవరరావు చేబ్రోలు అనీలు నల్లమల్ల రామ్మోహన్ రావు లేడీస్ కాదునల్లమల్ల రామ్మోహన్ రావు కాశి బోయిన శేష్ కుమార్

బొబ్బిళ్ళ రాంబాబు చేబ్రోలు లోకేష్ చేబ్రోలు సాంబయ్య, బుల్లోడు కాసిపోయిన రామకృష్ణ పగడాల సురేష్ మామిళ్ళ నరేష్ సుంకర రామారావు షేక్ బికార్ సాహెబ్ కాసిపోయిన సీతయ్య బాబు పెసరమల్లి వెంకటేశ్వర్లు ఏసుబాబు మఠం గోపి వేల్పుల ప్రవీణ్ కాసబోయిన శ్రీనివాస కాసిపోయిన పెద్ద మాధవ కాసిపోయిన నరసింహారావు అదేవిధంగా
అధిక సంఖ్యలో పాల్గొన్నటువంటి యువజన నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అదేవిధంగా మహిళలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు

## వడాపర్తి గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన

**పిసిసి డెలికేట్ మెంబర్ తంగల్పల్లి రవికుమార్ మండల అధ్యక్షుడు ఎ లిమిటినేటి కృష్ణారెడ్డి**





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి ,గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని నూతన సర్పంచ్ గా ఎన్నికైన తోటకూర మానస సురేష్ గారికి మరియు ఉప సర్పంచ్ ముత్యాల సుగుణ మైసయ్య గారికి అదే విధంగా వార్డ్ మెంబర్ లకు బొకే అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ కాంగ్రెస్ నాయకులు ధనకోటి మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి షానూర్ బాబా ఉప సర్పంచ్ బుచ్చల సుగుణ మైసయ్య వార్డ్ మెంబర్ మాడబోయిన బాలస్వామి జూపల్లి శైలజ శేఖర్ జమలాపురం వెంకటేష్ చాపూరి శ్రావణి శ్రీకాంత్ పడాల సత్యాల బాలరాజ్ మెడపైన బాలయ్య బొబ్బిలి జగత్ కొడుకుల రమేష్ ముత్యాల వెంకటేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

# మీ ఓటు - నా వాయిస్





**- మన భవిష్యత్తుకు - ఓటు వేయండి**
**- ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు భరత్ సురేంద్ రెడ్డి వేలూరి విస్తృత ప్రచారం**

తాడిపత్రి డిసెంబర్ 22:-
ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రముఖ న్యాయవాది, ఏపీ హైకోర్టు అడ్వకేట్ భరత్ సురేంద్ రెడ్డి వేలూరి న్యాయవాదులు పారదర్శకత సంక్షేమం ఐక్యత" అనే స్పష్టమైన దార్శనికతతో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని న్యాయవాదులను ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ ప్రచారంలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, గుత్తి, గుంతకల్ ప్రాంతాల్లోని కోర్టులను సందర్శించి అక్కడ పనిచేస్తున్న న్యాయవాదులను ప్రత్యక్షంగా కలుసుకున్నారు.
ముఖ్యంగా తాడిపత్రి కోర్టులోని న్యాయవాదులతో సమావేశమై తన అభ్యర్థిత్వ లక్ష్యాలు, భవిష్యత్తు కార్యాచరణపై వివరించారు.
ఈ సందర్భంగా భరత్ సురేంద్ రెడ్డి మాట్లాడుతూ, తాను బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైతే న్యాయవాదుల సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకొని పని చేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న వెల్ఫేర్ నిధులను 10 లక్షల రూపాయల నుంచి 20 లక్షల రూపాయల వరకు పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే బార్ కౌన్సిల్ స్థాయిలో యువ న్యాయవాదులకు ఉచిత శిక్షణా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి తరగతులు నిర్వహించి వారివృత్తిపరమైనఎదుగుదలకుతోడ్పాటుఅందిస్తానన్నారు .ప్రతి న్యాయవాదికి ప్రయోజనం చేకూరేలా హెల్త్ స్కీమ్ అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా 35 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు గల న్యాయవాదులకు వెల్ఫేర్ పథకాలలో అవకాశం కల్పించేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.
ప్రచారంలో భాగంగా ఆయన సీనియర్ న్యాయవాదులు రమేష్ నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మునయ్య, హనీఫ్ భాష, సాహుల్, శ్రీనివాసులు, కృష్ణయ్య, శివయ్య లను మర్యాదపూర్వకంగా కలసి మద్దతు కోరారు.
స్పందించిన సీనియర్ న్యాయవాదులు భరత్ సురేంద్ రెడ్డి అభ్యర్థిత్వానికి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, ప్రతి న్యాయవాదితో మాట్లాడి ఆయన విజయానికి కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భరత్ సురేంద్ రెడ్డి వెంటజహీరుద్దీన్, సయ్యద్ రవి కిషోర్, మాజీ అడిషనల్ పీపి బాలకృష్ణ, కే.థామస్‌రాజ్‌కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.
న్యాయవాదుల ఐక్యత, సంక్షేమం, పారదర్శక పరిపాలన లక్ష్యంగా ముందుకు సాగుతున్న భరత్ సురేంద్ రెడ్డి వేలూరి అభ్యర్థిత్వానికి జిల్లావ్యాప్తంగా న్యాయవాదుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

## రెండవ రోజు పల్స్ పోలియో ప్రత్యేక బృందం మండల వైద్యాధికారి డాక్టర్ గురు మహేష్,

ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మండల వైద్యాధికారి డాక్టర్ గురు మహేష్ ఆధ్వర్యంలో రెండోవ రోజు పల్స్ పోలియో బృందం ప్రత్యేకంగా పర్యటించి మారుమూల ప్రాంతాలలో అటవీ ప్రాంతాలలో నివాసాలు ఉంటున్న చెంచు వారిని ప్రత్యేకంగా గుర్తించి వారి నివాసాల వద్దకు వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలపై ప్రత్యేక సూచనలు అందించి ప్రతి ఒక్కరికీ ఐదు సంవత్సరాల లోపల ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు అందాలని 100% పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేటట్లు మండల వైద్యాధికారి డాక్టర్ గురు మహేష్ ప్రత్యేక చొరవతో మారుమూల ప్రాంతాలలో నివాసాలు ఉంటున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను గుర్తించి వారి పిల్లలకు పోలియో చుక్కలు అందే విధంగా ప్రత్యేకంగా సందర్శించి మారుమూల ప్రాంతాలలో నివాసాలలో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలను స్వయంగా వేసి పోలియో చుక్కల కార్యక్రమం 100% విజయవంతం గా దిగ్విజయం చేసే విధంగా వారి సిబ్బందిని ప్రోత్సహించారు పోలియో చుక్కలు కార్యక్రమంలో వారి బృందం సి హెచ్ ఓ చంద్ర శేఖర రాజు, సచివాలయం సి హెచ్ ఓ సంధ్య, హెల్త్ అసిస్టెంట్ ఓబయ్య, ఐ సి డి సి అంగన్వాడి టీచర్ పాణ్యం. శారద, ఐ సి డి సి అంగన్వాడి సహాయకురాలు కొట్టం. లతా, విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి, జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## జూదంపై కఠినంగా వ్యవహరించాలి: ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

**- ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన హనుమాన్ జంక్షన్ సీఐ లోధన రమేష్**
**- శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దు: ఎమ్మెల్యే ఆదేశం**

హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 22:
జనసముద్రం ప్రతినిధి సురేష్
హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లోధన రమేష్ ఆదివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ ఎమ్మెల్యేకు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితులు, శాంతిభద్రతలఅంశంపైఎమ్మెల్యే సీఐతో చర్చించారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ..** హనుమాన్ జంక్షన్ సర్కిల్ పరిధిలో ప్రజలు ప్రశాంతంగా, సుఖశాంతులతో జీవించేలా పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా సమాజానికి చేటు చేసే అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు.
**జూదరుల పట్ల కఠినంగా ఉండాలి:**
ప్రాంతంలోకోడిపందాలు, పేకాట వంటి జూదాలను పూర్తిస్థాయిలోనియంత్రించాలనిఎమ్మెల్యేఆదేశించారు. జూదం కారణంగా సామాన్య కుటుంబాలు ఆర్థికంగాచితికిపోతున్నాయని,ఇలాంటి వ్యవహారాల్లో ఎవరైనా జోక్యం చేసుకుంటే ఉపేక్షించవద్దని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సీఐకి సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం రూ.1.75 కోట్లు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 22 ద్వారకాతిరుమల.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను సోమవారం తెరిచి లెక్కించారు.



గడిచిన 18 రోజులకు రూ. 1,75,47,176/- బంగారం 138 గ్రాములు, వెండి 4. 574 కిలోలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ.500 ( 102నోట్లు) , రూ.2000 (31 నోట్లు) నోట్లతో పాటు 8 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో , ఏఈఓ లు,సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది, భక్తులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'జై భీమ్ హెల్పింగ్ హాండ్స్' ఆత్మీయ కలయిక

**- అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలి**
**- సేవా రంగంలో సంస్థ కృషి అభినందనీయం**
**- ముఖ్య అతిథుల ప్రసంగం**







హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 21
జనసముద్రం ప్రతినిధి సురేష్
హనుమాన్ జంక్షన్‌లో ఆదివారం జై భీమ్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆత్మీయ కలయిక' కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. సంస్థ అధ్యక్షులు కలతోటి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ సభకు సమాజంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై ప్రసంగించారు.
**యువతను సన్మార్గంలో నడిపించాలి:**
ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. సాగర్ బాబు మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న సమాజం నిర్మించబడాలంటే విద్య ఒక్కటే మార్గమని అన్నారు. తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని పిల్లల చదువుల కోసం వెచ్చించాలని, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రస్తుత కాలంలో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
**నిరంతర సేవలే లక్ష్యం:**
సంస్థఅధ్యక్షులుకలతోటి నాగేశ్వరావు మాట్లాడుతూ.. బాపులపాడు మండల వ్యాప్తంగా గత కొన్నేళ్లుగా సంస్థఅనేకసేవాకార్యక్రమాలుచేస్తోందనివివరించారు. కరోనా కష్టకాలంలో పేదలకు కూరగాయల పంపిణీ, నిరుపేద వృద్ధులకు, వితంతువులకు వస్త్రదానం, మరియు పేద విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సాయం వంటి కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.
**పాల్గొన్న ప్రముఖులు:**
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉన్నవ వినయ్ కుమార్ (డీఈ), జి.వి. రత్నం (హైకోర్టు అడ్వకేట్),ఏ.సోమేశ్వరరావు(లోకాయుక్త),దుర్గారావు (సబ్ ఇన్స్పెక్టర్), కరుణాకర్ (ఏడీఈ) తదితరులు పాల్గొని ప్రసంగించారు.
ఈ వేడుకను విజయవంతం చేయడంలో లంకపల్లి వెంకటేశ్వరరావు, పి. బాబురావు, పి. కిరణ్ కుమార్, సిహెచ్. శరత్, ఎం. జయరాం తదితరులు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో జై భీమ్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా అనంతపురం జిల్లా సెక్రటరీగా గొర్ల సుధీర్ రెడ్డి నియామకం




జనసముద్రం న్యూస్, డిసెంబర్ 22, అనంతపురం:
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అనంతపురం జిల్లా సెక్రటరీగా ఎర్రగుంట గ్రామం, రాప్తాడు మండలానికి చెందిన గొర్ల సుధీర్ రెడ్డిని నియమించినట్లు పార్టీ నాయకులు అధికారికంగా ప్రకటించారు. ఈ నియామక కార్యక్రమం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కడపం దామోదర్ గారు, బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ గారు, పార్టీ నాయకులు అశోక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.
పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నియామకం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం, కేంద్ర ప్రభుత్వ రైతు అనుకూల విధానాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కోసం కిసాన్ మోర్చా కీలకంగా పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ బాధ్యతను గొర్ల సుధీర్ రెడ్డి సమర్థంగా నిర్వర్తిస్తారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన జిల్లా సెక్రటరీ గొర్ల సుధీర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయకత్వం మరియు పార్టీ సీనియర్ నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు చేరవేసే దిశగా నిరంతరం పనిచేస్తానని ఆయన చెప్పారు.
అలాగే భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని అనంతపురం జిల్లాలో మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని గొర్ల సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రైతులు, కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో కిసాన్ మోర్చాను జిల్లాలో మరింత బలమైన శక్తిగా నిలబెడతానని ఆయన తెలిపారు.

## అరవిందో పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం గణితం విద్యార్థి జీవితానికి పునాది : సిద్ధం సుబ్బారాయుడు

అర్ధవీడు, డిసెంబర్ 22 (జన సముద్రం న్యూస్):
మార్కాపురం పట్టణంలోని శ్రీ అరవిందో పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలవికాస్ డైరెక్టర్ శ్రీ సిద్ధం సుబ్బారాయుడు హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం విద్యార్థి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, తార్కిక ఆలోచనతో పాటు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో గణితానికి విశేష ప్రాధాన్యత ఉందని అన్నారు. గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.
కార్యక్రమంలో విద్యార్థులు గణిత సంబంధిత నమూనాలు, ప్రదర్శనలు, ఉపన్యాసాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని గణిత దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలో కొనసాగించాలని కడప కలెక్టరేట్ ఎదురుగా బైఠాయించిన టీడిపి నాయకులు



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 22:
కడప కలెక్టరేట్ ఎదుట ఒంటిమిట్ట మండలాన్ని కడప డివిజన్ లోనే కొనసాగిచాలనికోరుతూ కలెక్టర్ఎదుటసోమవారంబైటయించిన ఒంటిమిట్ట మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, గ్రామ టీడీపీ కోఆర్డినేటర్ యం. రవిశంకర్, కార్యదర్శి బి. గోవిందు, పెద్ద సుబ్బయ్య పాల్గొన్నారు. గఫార్ మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల ప్రజల ఆకాంక్షను గౌరవించి, మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఒంటిమిట్ట మండలాన్ని కడప డివిజన్ లోనే కొన సాగించాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ నరసింహ మాట్లాడుతూ రాయచోటి కి వెళ్లాలంటే 2 బస్సులు మారాలి. సామాన్యులు ఎలా అవస్థలు పడతారో ప్రభత్వం గుర్తిచాలని, దయచేసి ఒంటిమిట్ట మండలాన్ని కడప డివిజన్లో కొన సాగేలా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు.

## మద్దిరేవుల ఈడిగపల్లి లో త్రాగునీటి బోరుకు మోటారు, పైపులు ఏర్పాటు

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22
మద్దిరేవుల గ్రామం ఈడీగపల్లెలో సోమవారం నూతనంగామోటర్ ను పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో బిగించడము జరిగింది.
ఈ సందర్భంగా సర్పంచి తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ గ్రామంలో రెండు బోర్లు ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతున్నదని, ఒకబోరు నుంచి వచ్చే నీరు ఫ్లోరైడ్ సమస్య తలెత్తి త్రాగడానికి ఉపయోగకరంగా ఉన్నందున , గ్రామంలోని మంచినీటి కోసం మరొక బోర్ గతంలో పనిచేస్తూ ఉండెడిది ఆ బోరు చెడిపోవడం వల్ల అందులోని పైపులు తుప్పపట్టి పాడవడంతో గ్రామస్తులు కోరిక మేరకు నూతనంగా కొత్త మోటరు, పైపులు, కేబుల్ వైరును ప్రస్తుతం అమర్చడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఫ్లోరైడ్ వాటర్ సమస్య వల్ల త్రాగునీరు కొని త్రాగెడి వారమని ప్రస్తుతం మరో బోరు బిగించడం వల్ల త్రాగునీటి సమస్య తీరడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ,సెక్రెటరీ రజనీష్ రెడ్డి, ఈ ఓ & పి ఆర్ డి ఉషారాణి, ఎంపీడీవో రెడ్డయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకట సాయి, ప్రతాప్ ల భౌతికాయానికి నివాళులర్పించిన మంత్రి మండిపల్లి





రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22
సోమవారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు నిన్న రాత్రి రాయచోటి-గాలివీడు రోడ్డుపై మాండవ్య ఎకో పార్కు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు రేపన వెంకటసాయి కుమార్ (25),రేపన ప్రతాప్ (18)లుఅక్కడికక్కడే మృతి చెందగా ఈరోజు వారి భౌతికకాయాలకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## 18వ లోక్‌సభ శీతాకాల సమావేశాల పనితీరు నివేదికలో తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన ఎంపీ చామల

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:
18వ లోక్‌సభ శీతాకాల సమావేశాల పనితీరు నివేదికలో తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన నాయకుడు భువనగిరిపార్లమెంట్ సభ్యులుశ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నెంబర్ 1 గా నిలవడం జరిగింది.



ఈ సందర్భంగా ఈరోజు పెద్ద అంబర్పేట్ ఎంపీ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా లిభువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని కలిసి ఘనంగా సన్మానించిన కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవా కార్యదర్శి పిట్టల బాలరాజు మహమ్మద్ అతార్ బాలేశ్వర్ సార్ రాచమల్ల రమేష్ పాల్గొనడం జరిగింది.

# పాఠకులను విశేషంగా ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన



**జనసముద్రం న్యూస్,బీచ్ రోడ్,విశాఖపట్నం,డిసెంబర్23:** విశాఖపట్నంలోని ప్రముఖ ప్రాంతాలలో విశాఖ పుస్తక మహోత్సవం ప్రచార కార్యక్రమాలు నిర్వహించాము.


ఈ సందర్భంగా విశాఖ ప్రజలకు విశాఖ పుస్తక మహోత్సవం లక్ష్యాలు, ఉద్దేశాలు వివరించాం.


ఈ పుస్తక మహోత్సవంలో 100కు పైగా ప్రచురణకర్తల పుస్తకాలు, 1 లక్షకు పైగా పుస్తక శీర్షికలు ఒకే వేదికపై ప్రదర్శనకు రానున్నాయని తెలియజేశాం. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో సాహిత్యం, నవలలు, కథలు, కవిత్వం, చరిత్ర, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, బాల సాహిత్యం, ప్రాచీనా గ్రంథాలు తదితర విభాగాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని ప్రజలకు వివరించాం.

ప్రచార కార్యక్రమాలకు విశాఖ ప్రజలు సానుకూలంగా స్పందించారు. పుస్తక పఠనాన్ని ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు తరచుగా జరగాలని, సమాజానికి ఇవి ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ ప్రచార కార్యక్రమాల్లో కిరణ్ – విజయవాడ బుక్ ఫెస్టివల్ కోఆర్డినేటర్, భరత్ సాయి పాల్గొన్నారు.

# మదనపల్లె డక్నీ పేటలో పోలీస్ కార్డెన్ సర్చ్





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 22:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి పట్టణం, డక్నీ పేట, పెద్ద మసీదు వీధి, సైదా పేట లో పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నారు.

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో డిఎస్పీ మహేంద్ర నేత్రుత్వంలో సీఐ లు మహమ్మద్ రఫీ, రాజారెడ్డి,ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది సోమవారం వేకువ జాము నుండి తనిఖీలు చేపట్టారు.

డక్నీ పేట, పెద్ద మసీదు వీధి, సైదా పేట లలో పోలీస్ లు కార్డెన్ సర్చ్ నిర్వహించి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి.

# బాలా ఆదిత్య విద్యా సంస్థలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు.



**( జనసముద్రం) (రాజుపాలెం)**

మన పాఠశాలలో భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయగణిత దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గణిత ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా గణిత ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, సమస్యల పరిష్కారం, ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించబడినవి. బాల ఆదిత్య విద్య సంస్థల చైర్మన్ డాక్టర్ బి సామా నాయక్ మాట్లాడుతూ, గణితం విద్యార్థుల తర్కశక్తి, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భక్తి శ్రద్ధలతో జరుగుతున్న క్రిస్మస్ దీపారాధన కార్యక్రమం



**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం,డిసెంబర్23,** జ్ఞాపురంలో క్రిస్మస్ దీపారాధన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరుగుతుంది,,క్రైస్తవ విశ్వాసులు చలిని కూడా లెక్కచేయకుండాదీపారాధనకార్యక్రమంలోపాల్గొంటున్నారని బేతా జోసెఫ్ చెప్పారు,,గత 2,3రోజులుగా శ్లీవగుర్తు వీధి,రాసా వీధి, రోసిలియన్ వీధి,మాన్యువల్ వీధులలో జరిగింది అని చెప్పారు,,రెవరెండ్ ఫాదర్ జయరాజ్ దేవుని సందేశాన్ని ఇచ్చారు,,అనంతరం శ్లీవగుర్తు వద్ద దివ్య పూజబలి జరిగింది,,

# బోటులో వెళ్లి పోలియో చుక్కలు వేసిన ఒంటిమిట్ట వైద్యులు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,డిసెంబర్ 22:** పల్స్ పోలియో కార్యక్రమం రెండవ రోజులో భాగంగా ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని హై రిస్క్ గ్రామమైన కుడమలూరు కు బోటులో వెళ్లి సోమవారం ఒంటిమిట్ట వైద్యులు పోలియోచుక్కలు వేశారు. (సంచార జాతులు) చేపలు పట్టి జీవించే వారికి తెప్పలో వెళ్ళి పోలియో వ్యాక్సిన్ వేస్తున్న ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సి.భావన రెడ్డి, సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి, సిహెచ్ఓ అక్ష, ఏఎన్ఎం శశికళ. తదితరులు

# ఎప్పుడు జరగనివిధంగా రాష్ట్రస్థాయి బిగ్గెస్ట్ క్రికెట్ టోర్నమెంట్ డిఫస్ జిమ్



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్22**

నిర్వహించారు .ఈ టోర్నమెంట్ లో అనేక జిల్లాల నుంచి 14 టీములు పార్టిసిపేట్ చెయ్యగా ఫైనల్ మ్యాచ్ లో టీం డిఫస్ జిమ్ చింతలపూడి RRటీం నెల్లూరు తో తడబడి లిటీం డిఫస్ జిమ్ చింతలపూడి బారి విజయాన్ని సాధించింది . ఈ ఫైనల్ మ్యాచ్ లో మన చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ మరియు కూటమి నాయకులతో పాటు ప్రజలూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ క్రికెట్ టోర్నమెంట్ కి 1st ప్రైస్ 3,0000 ఎమ్మెల్యే సహకారంతో ఇసుకే శ్రీను గారు మరియు ఆది ధర్మారావు శ్పొన్సర్ చేసారు.

రన్నర్ ప్రైస్ 15000 చింతలపూడి AMC చైర్మన్ చీదారాల దుర్గపార్వతి మధుబాబు శ్పొన్సర్ చేసారు . బీజేపీ ఓబీసీ మోర్చా ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు రామబ్రహ్మం గ్రౌండ్ తో పటు రన్నర్ షీల్డ్ స్పాన్సర్ గ ఇచ్చారు . ప్రోగ్రాం అనంతరం మ్మెల్యే గారి చేతులమీదుగా ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేసారు.

# ఘనంగా గణిత దినోత్సవం.

**జనసముద్రం న్యూస్**

**ఏలూరు జిల్లా డిసెంబర్ 22 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రధానోపాధ్యాయులు సరళ వాణి మాట్లాడుతూ గణితంలో దేశంలో ఆర్యభట్ట ,భాస్కరాచార్యుల తర్వాత అంతటి మేధావి శ్రీనివాస రామానుజన్ అని . ఆయన జీవించింది కేవలం 32 సంవత్సరాలే. వందేళ్లు గడిచిన నేటికీ మరువలేని గొప్ప మేధావి అని అన్నారు. క్యాన్సర్ చికిత్స, ఉపగ్రహాలపై పనిచేసే గ్రావిటేషనల్ ఎఫెక్ట్ వంటి వాటి గురించి తెలుసుకునేందుకు వందేళ్ళ క్రితం ఆయన కనిపెట్టిన సమీకరణాలే ఉపయోగపడుతున్నయన్నారు. నేటి భావితరం ప్రాథమిక కళాశాల విద్యార్థులు ఈ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జీవిత పాఠాలను తెలుసుకుని అనుసరిస్తే మరింత మంది రామానుజన్ లు అవ్వచ్చు అన్నారు.

ముఖ్యంగా ఆయన ప్రత్యేక నెంబర్ అయినా 1729 గురించి శ్రీనివాస రామానుజన్ జబ్బు పడి హాస్పటల్లో ఉన్నప్పుడు, ప్రొఫెసర్ హార్డీ ఆయన్ని కలవడానికి టాక్సీలో వెళ్లారు. దాని నెంబర్ 1729. హార్డీ అది బోరింగ్ నెంబరు అనగా.. రామానుజన్ వెంటనే దాని గురించి చెబుతూ రెండు వేర్వేరు ఘనాల జతల మొత్తంగా రాయగలిగే అతి చిన్న నెంబర్ఇదేనని చెప్పారు .అందుకే దీన్ని రామానుజన్ నెంబర్ అంటారు.ఆయన చేసిన సేవలు ,జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు.

అనంతరం విద్యార్థులకు గణితంలో పోటీ నిర్వహించి విజేతలకు గణిత మాస్టర్ జి కృష్ణ బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీచర్లు, మాస్టారులు విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అనపర్తి-బిక్కవోలు కెనాల్ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ

- **రూ.7.10 కోట్లతో మరమ్మత్తులు**
- **సంక్రాంతి నాటికి ప్రయాణికుల కష్టాలు తీరుతాయి**

**: ఎమ్మెల్యే నల్లమిల్లి**



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:22** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం అనపర్తి నుండి బిక్కవోలు వరకు పూర్తిగా చిద్రమైపోయిన కెనాల్ రోడ్డును రూ.7.10 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పనులకు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాజమండ్రి-కాకినాడ కెనాల్ రోడ్‌లో భాగంగా అనపర్తి నియోజకవర్గ పరిధిలో బిక్కవోలు నుంచి అనపర్తి వరకు రహదారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.4.50 కోట్ల గ్రాంట్‌తో పాటు మరో రూ.2.60 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.

మొత్తం రూ.7.10 కోట్లతో ఈ రహదారి మరమ్మత్తులు చేపడుతున్నట్లు వివరించారు.

గత 15 సంవత్సరాలుగా ఈ కెనాల్ రోడ్డుపై ప్రయాణం ప్రజలకు దుర్భరంగా మారిందని, 2014-19 మధ్యకాలంలో ట్రాన్స్టాయ్ కంపెనీ నిర్లక్ష్యం కారణంగా అప్పట్లో వచ్చిన నిధులు వినియోగం కాకుండా పోయాయని ఆరోపించారు. అనంతరం వచ్చిన వైయస్సార్సీపీ ప్రభుత్వం కూడా ఈ రహదారి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించడంతో కనీస మరమ్మత్తులకు కూడా నోచుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇటీవల తాత్కాలికంగా చేసిన మరమ్మత్తులు కూడా క్రస్ట్ పూర్తిగా దెబ్బతినడంతో మళ్లీ యథాతథ స్థితికి చేరిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఆర్అండ్‌బీ శాఖకు విజ్ఞప్తి చేయగా రహదారి దుస్థితిని గుర్తించి రూ.7 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారని తెలిపారు.

ఈ పనులు పూర్తయితే అనపర్తి, మండపేట, రామచంద్రపురంనియోజకవర్గాలప్రజలకురాజమండ్రి కాకినాడప్రయాణాలుసులభమవుతాయని అన్నారు.

భవిష్యత్తులో పీపీపీ మోడల్‌లో ఈ రహదారిని శాశ్వతంగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు, ఇందుకు సుమారు రూ.650 కోట్లు అవసరమని గుర్తించామని తెలిపారు. ఆ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చే వరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తక్షణమే ఈ మరమ్మత్తులు చేపట్టినట్లు చెప్పారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేసి ప్రయాణికుల కష్టాలు తీరుస్తామని హామీ ఇచ్చారు.

కెనాల్ రోడ్డు బ్లాక్ లిస్టులో ఉందని గతంలో విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యేలు ఇప్పుడు నిధులు ఎలా మంజూరయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే నల్లమిల్లి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడిఉందని,అస్తవ్యస్తంగా మారిన రహదారులను పునరుద్ధరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం, అనపర్తి మండలం, అనపర్తి టౌన్‌కు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**

**డిసెంబర్ 22 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల అశ్వినీ దాబా సమీపంలో సోమవారంమధ్యాహ్నంజరిగిన రోడ్డు ప్రమాదంలో కామరకోట మండలం తాడిచర్లకు చెందిన కొప్పుల రాజేష్ వయస్సు 20 అక్కడికక్కడే మృతి చెందగా సర్వేపల్లి నవదీప్ తీవ్ర గాయాలయ్యాయి. ద్వారకాతిరుమల నుంచి పైకి పై స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో ,ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వచ్చిన లారీ వీరి బైకును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కువైట్ లో మృతి చెందిన శిరీష కుటుంబానికి 210,000 ఆర్థిక సహాయం.

**- సహాయం చేసిన కువైట్ ప్రవాసాంధ్రులకు అభినందనలు తెలియజేసిన సీఐ కృష్ణం రాజు నాయక్..**



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22**

.అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలానికి చెందిన శిరీష అనే వివాహిత డిసెంబర్ 10వ తేదీన1 కువైట్ నందు జరిగిన ఫైర్ యాక్సిడెంట్లు మృతి చెందింది.

ఆమె కుటుంబానికి కువైట్ లో ఉన్నటువంటి ప్రవాసాంధ్రులు దర్బార్, ఖాజా, వాణి తో పాటు లక్కిరెడ్డి పల్లి సీఐ కృష్ణం రాజు నాయక్ లు రూ.2,10,000 లు నగదును ఆమె కుటుంబ సభ్యులకు లక్కిరెడ్డి పల్లి సీఐ అందజేశారు.ఆ నగదును పాప పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలని సూచించారు.

ముందుకు వచ్చి ఆమె కుటుంబానికి అండగా నిల్సిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.జీవనోపాధి కోసం కువైట్ కి వెళ్లిన తమ భార్యను కోల్పోయినప్పటికీ తమ కుటుంబానికి బాసటగా నిలిచిన ప్రతి ఒకరికి ప్రతేక కృతజ్ఞతలు తెలియజేశారు బాధిత కుటుంబ సభ్యులు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సీఐలు మరియు పలువురు అధికారులు.





**రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22**

రాయచోటి నియోజకవర్గ పరిధిలోని నూతన సీఐ లు గా బాధ్యతలు చేపట్టిన పలువురు అధికారులు మరియు సీఐలు మంత్రి క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలవ,పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సన్మానించారు..

ఈ సందర్భంగా అధికారులకు నియోజకవర్గంలోనే అన్ని మండలాలలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు.

# నూతన ఎస్పై గా బాధ్యతలు స్వీకరణ





**సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలపుల మండలం**

**డిసెంబర్ 22 జనసముద్రం న్యూస్**

తలుపుల మండలం నూతన ఎస్పైగా చెన్నయ్య బాధ్యతలు స్వీకరించారు. నల్లమాడ పోలీస్ స్టేషన్లో ట్రైనింగ్ ఎస్పైగా ఉండి బదిలీపై తలుపులకు వచ్చారు. మొట్టమొదటిసారిగా తలుపుల పోలీస్ స్టేషన్లోబాధ్యతలు స్వీకరించారు. ఇతనికి పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

# మాచర్ల మండల సర్వేయర్ గా సి .హెచ్.శ్రీనివాసరావు.



**డిసెంబర్ 22 జనసముద్రం న్యూస్**

డైరెక్టర్ ఆఫ్ సర్వే , సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ అధికారి , మంగళగిరి వారి ఉత్తర్వులు మేరకు గతంలో అచ్చంపేట మండల సర్వేయర్ గా పనిచేస్తున్న సి.హెచ్ . శ్రీనివాసరావును మాచర్ల మండల సర్వేయర్ గా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు మాచర్ల మండల ఎమ్మార్వో బి. కిరణ్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అజివికా మిషన్ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాలి

## సి పి ఐ అధ్యర్యంలో తాసిల్దార్లకు వినతి పత్రాలు అందజేత





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22**

మోడీ సర్కారు తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ) బిల్లు (విబి ఆర్ఎం జి)ని ఉపసంహరించుకోవాలని, కోరుతూ సోమవారం సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు రాయచోటి నియోజకవర్గ వ్యాపితంగా గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, సంబేపల్లి, చిన్నమండెం మండలాల్లోనే తాసిల్దార్ కార్యాలయం వద్ద సి పి ఐ ఆధ్వర్యంలో నిరసన అనంతరం తాసిల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పి కోటేశ్వరరావు, వి రంగారెడ్డి, కే ఓబులేసు, పి ఆంజనేయులు, కే సురేంద్ర, హరినాథ నాయుడు, వరదయ్య, తదితరులు పాల్గొన్నారు

# గ్రామమంతా గోవింద నామమయం

- శ్రీకృష్ణార్జున గీతోపదేశ శిల్పావిష్కరణతో తూర్పు తిరుమలలో బ్రహ్మోత్సవాల మహోత్సవం
- భక్త సందోహంతో కిక్కిరిసిన ఆలయం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:22

తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో తూర్పు తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా,భక్తిశ్రద్ధలనడుమకనుల వైకుంఠంగా కొనసాగుతున్నాయి.

గ్రామమంతాగోవిందనామస్మరణతో మార్మోగుతూ, ఆలయం భక్త సందోహంతో కిక్కిరిసింది.ఒక సేవ ముగిసేలోపే మరో సేవ ప్రారంభమయ్యేలా ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు భక్తులను పరవశింపజేస్తున్నాయి.

శుక్రవారంపూర్ణకుంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, అనంతరం కల్పవృక్ష వాహనంపై శ్రీకృష్ణ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.

వేలాదిగా తరలివచ్చిన భక్తులు,నిండిన భక్త హృదయాలు శనివారం వసంతోత్సవం సందర్భంగా హంస వాహనంపై శ్రీ సరస్వతి దేవి అవతారంలో స్వామివారు దర్శనమిచ్చారు.శనివారం కావడంతో వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు.10 వేల మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

సాయంత్రం స్వామివారు మాడవీధుల్లో విహరిస్తున్న సమయంలోనాలుగువీధులూ భక్తులతో నిండిపోయి, ఈ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి.

ఆదివారం సాయంత్రం నిర్వహించిన బ్రమరోత్సవ సేవ భక్తులను మంత్రముగ్ధులను చేయగా, అనంతరం గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సేవను తిలకించిన భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.

సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణార్జునగీతోపదేశాన్నిప్రతిబింబించేశిల్పావిష్కరణ వేడుకను ఘనంగా నిర్వహించారు.

భగవద్గీత ఉపదేశాన్ని సాక్షాత్కరింపజేసే విధంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ,అర్జున విగ్రహాలతో కూడిన గీతోపదేశ రథాన్ని భక్తుల మధ్య ఘనంగా ప్రారంభించారు.ఈశిల్పావిష్కరణ బ్రహ్మోత్సవాలకు మరింత ఆధ్యాత్మిక శోభను చేకూర్చి భక్తుల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది.

సాయంత్రం సింహవాహనంపై స్వామివారు దర్శనమిచ్చి భక్తుల హృదయాలను దోచుకున్నారు.

బ్రహ్మోత్సవాలసందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తబంధాలచే కోలాట ప్రదర్శనలు చిన్నారుల భరతనాట్య నృత్యాలు



గోవింద నామస్మరణ, భజనలు ఆర్ఎస్ఎస్ నిత్యశాఖ విధానం (దండ విన్యాసాలు),విష్ణు సహస్రనామ ఆలాపన వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతూ భక్తులకు కన్నుల పండుగగా మారుతున్నాయి.

బ్రహ్మోత్సవాలుఅత్యంతవైభవంగాకొనసాగుతుండటంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని శ్రీవారి సేవలో పాల్గొంటున్నారు.

వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లకు భక్తులు హర్షంవ్యక్తంచేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో సేవా సందడి

## మాజీ ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి హాజరు



జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:22

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామ వైఎస్సార్సీపీ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి (కోటారాము) నివాసం వద్ద జరిగిన ఈ వేడుకలకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి సత్తి ఆదిలక్ష్మి హాజరై వేడుకలకు శోభ చేకూర్చారు.

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలోనే, పేదల కోసం నిరంతరం ఆలోచించే నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిజన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం విశేషం.

ఈ సందర్భంగా స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానిగా పేరుగాంచిన పేరూరి మణికంఠ ఆర్థిక సహకారంతో సుమారు 100 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

అనంతరంజగన్‌చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు.

కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలు, నాయకులు, పేదలకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా గ్రామ వైఎస్సార్సీపీ అధ్యక్షులు రాము మాట్లాడుతూ,వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెప్పినట్లుగా పార్టీ అంటే కేవలం అధికారం కాదు..కార్యకర్తే అసలైన బలం.గ్రామంలో ఏ కార్యకర్తకైనా కష్టం వస్తే సమయం,అర్ధరాత్రి అనే తేడా లేకుండా మా ఇంటి తలుపు తట్టినా మేమంతా అండగా నిలబడతాంకార్యకర్తల కోసం పోరాడటమే మా నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి మాకు నేర్పిన రాజకీయ పాఠం అని స్పష్టం చేశారు.

గ్రామ కమిటీ మొత్తం ఎప్పటికీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి),రాష్ట్ర బూత్ కమిటీ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, మాజీ ఎంపీపీ బుద్దాలకన్నారావు, గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరు సుజాతవెంకటరామారెడ్డి,గ్రామ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంపిటిసి మేడపాటి ఆనంద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి గుబ్బలలాజర్‌బాబు,మాజీసర్పంచ్‌కర్రిసత్యనారాయణరెడ్డి,సీనియర్ నాయకులు మండ వీరరాఘవరెడ్డి, నల్లమిల్లి వెంకట కృష్ణారెడ్డి,బీసీ నాయకులు ఎల్ల బుచ్చిలింగం, పాస్టర్ ఆశీర్వాదం, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అందుకూరి లిడియా గ్రేస్, వల్లి రాజ్ కుమార్ పలువురు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# గుడివాడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైభవోపేతంగా. ధనుర్మాస మహోత్సవాలు

## ఉత్సవమూర్తులకు 138 గ్రాముల స్వర్ణ కిరీటాన్ని.... బహూకరించిన భక్తులు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.22.

గుడివాడ పట్టణం జగన్నాథపురంలో వేంచేసి ఉన్న శ్రీ భూనిలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక ధనుర్మాస మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

భక్తులు చలసాని అమృతవల్లి ఉత్సవ మూర్తుల అలంకారం నిమిత్తం...138 గ్రాముల మూడు స్వర్ణ కిరీటాలను స్వామి వారికి సమర్పించారు. దేవస్థాన మండపంలో సోమవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఈవో కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ కు..స్వర్ణ కిరీటాలను భక్తులు అందజేశారు.



జనవరి 14వ తేదీ వరకు దేవస్థానంలో ఉత్సవాలు జరుగుతాయని, 30వ తేదీన ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఈఓ గోపాలరావు తెలిపారు.

స్వామి వారి ఆశీస్సులతో ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయన్నారు.

స్వామివారికి ఇటీవల భక్తులు ముత్యాల అంగీ సమర్పించారని, ఇప్పుడు స్వర్ణ కిరీటాలను అందించారని, ఉత్సవ వేడుకల్లో స్వామివారికి వాటినిఅలంకరిస్తామనిఈవోగోపాలరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు .ఉత్సవ కమిటీ సభ్యులు నిమ్మగడ్డ కృష్ణారావు,చందుశ్రీనివాసరావు,P.రాజేశ్వరరావు,వేదాంతంకృష్ణ వేణి,కొడాలి విజయలక్ష్మి,గూడపాటి సుజాత, పంతంగి హేమ,జోగి సాంబ శివ రావు, ఆండాల్ గోష్టి సభ్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందారం ప్రమాదం ఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద కారణాలపై మంచిర్యాల డీసీపీ విచారణ,

## భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు తీసుకుంటాం : మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 22:

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఇందారం క్రాస్ రోడ్ సమీపంలో సోమవారం ఉదయం మహారాష్ట్ర చంద్రాపూర్ నుంచి వరి నాట్లు వేసేందుకు 22 మంది కూలీలతో సుల్తానాబాద్ వెళ్తున్న ట్రాలీ వాహనం రోడ్డు ప్రక్క పార్క్ చేసి ఉండగా దానిని లారీ వెనుక నుండి ఢీకొట్టింది.

ఈ ఘటనలో ముగ్గురు చనిపోయారు. 14 మంది గాయపడగా వారిని మెరుగైన చికిత్స కోసం చంద్రపూర్‌ప్రభుత్వఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. అట్టి ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ స్వయంగా సందర్శించి ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదం కి గలకారణాలు అధికారులను అడిగి తెలుసుకొన్నారు.

ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్, మాట్లాడుతూ ప్రమాదం జరగడానికి ఖచ్చితమైన



కారణాలనుతెలుసుకోవాలనీసంబంధితఅధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణమే భద్రతా



చర్యలను కట్టుదిట్టం చేయాలని సూచించారు.

వారి వెంట జైపూర్ ఏసీపీ ఆర్, వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ నవీన్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఒంటిమిట్ట సమస్యలను నివేదించిన

## రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 22



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ని సోమవారం ఆయన స్వగ్రామం బో రెడ్డిపల్లి గ్రామంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలో సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయం ఎప్పటికీ అందిస్తూనే ఉంటానని ఆయన నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.

కాగా సాలా బాద్ గ్రామపంచాయతీని రెండుగా విభజించాలని మలకాటి పల్లి గ్రామ ప్రజల తరఫున ఆ గ్రామ నాయకుడు కుమారి శివారెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అధికారులకు ఇచ్చిన పిటిషన్ పత్రాన్ని నకలు పత్రాన్ని తనకు ఇవ్వాలని తదుపరి చర్యలు అధికారులు తీసుకోవడం జరుగుతుందని మంత్రి శివారెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో మల్కాట్ పల్లి టిడిపి నాయకులు కే శివారెడ్డి, సుబ్బారెడ్డి, సాఫ్ట్వేర్ కంపెనీ యజమానీ నీలకంఠ , గంగ పేరూరు దేశం నాయకుడు కృష్ణారెడ్డి, మఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అల్టిట్యూడ్ హై స్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా

## పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావ్



ఎల్కతుర్తి, డిసెంబర్ 22: (జనసముద్రం)

సెయింట్ థామస్ హై స్కూల్‌లో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆటపాటలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ మేధస్సు, నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావ్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవితం, ఆయన సాధించిన ఘనతలు, కష్టపడి చదివి ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తగా ఎదిగిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. రామానుజన్ జీవితం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, సరిత, ఆశా బేగం, సురేష్, కృష్ణ, కిషోర్, సరిత, కవిత, అనుష తదితర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొంగల్ల అనిత కృష్ణ అనే నేను

## సత్తినేని వెంకట్రామి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ & వార్డ్ సభ్యులు






జనసముద్రం న్యూస్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22:

కందుకూరు మండలంలోని సాయిరెడ్డి గూడ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కొంగల్ల అనిత కృష్ణ సోమవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు,

సాయిరెడ్డిగూడ సర్పంచ్ కొంగల్ల అనిత మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపారు, సాయిరెడ్డిగూడ గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సకీలాల శ్రీను, వార్డు సభ్యులు బొర్రా అశోక్, పంది టిల్లు, ఎల్లపల్లి శ్రీశైలం, సిందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# టి ఆర్ పి పార్టీ మండల కమిటీలు త్వరలో ఏర్పాటు: బొడ్డు ఏసుబాబు.

పినపాక, డిసెంబర్ 22,జన సముద్రం న్యూస్.



తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న, రాష్ట్ర కమిటీ నాయకుల నిర్ణయం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో త్వరలో మండల కమిటీలు నియమించడం జరుగుతుందని పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల వీరనారాయణ, ప్రధాన కార్యదర్శి బొడ్డు ఏసుబాబు తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం ఏర్పడిన. తెలంగాణా రాజ్యాధికార పార్టీ అని, అన్నిమండలాలలో గ్రామస్థాయిలో బలోపేతం చేయడం కోసం మండల కమిటీలను ఏర్పాటు చేయటం జరుగుతుంది అన్నారు.

ఈ కమిటీల్లో సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు. క్రియాశీలకంగా పార్టీలో పని చేయుటకు, పార్టీని అభివృద్ధి చేయుటకు ఆసక్తి ఉన్నవాళ్లు 9640824957, 9490772318 నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# అనంతారం గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన

## :-సోషల్ వర్కర్ యూత్ ఐకాన్ ఇల్యాస్ మొహమ్మద్

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం, గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొని నూతన సర్పంచ్ గా ఎన్నికైన పల్లెపాటి నాగరాణి గారికి మరియు ఉప సర్పంచ్ వడ్డెబోయిన వెంకటేశం గారికి అదే విధంగా వార్డ్ మెంబెర్లకు బొకే అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ ఐకాన్,కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా యువ నాయకులు సోషల్ వర్కర్ ఇల్యాస్ మొహమ్మద్..ఈ కార్యక్రమంలో తనతో పాటు జిల్లా నాయకులు ఫఖీర్ కొండల్ రెడ్డి గ,ఉప సర్పంచ్ వద్ద బోయిన వెంకటేశం, వార్డ్ నెంబర్ మచ్చ విజయ, ఎర్ర మమత, భాను అర్చన, గుంముల గణేష్, దండ పైన బాలరాజ్ యాదవ్, మచ్చ రమేష్, పల్లెపాటి రవికుమార్, పబ్బాల స్వాతి, ధూళిపాక శ్రీనివాస్ నాయకులు. విఠల్ వెంకటేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఆదివాసి ప్రజలపై ప్రభుత్వ ఉపాధ్యాయుల ఔదార్యం.



**పినపాక, డిసెంబర్ 22,జన సముద్రం న్యూస్.**
పినపాక మండలం, తోగ్గూడెం పంచాయతీపరిధిలోని వలస ఆదివాసీ గ్రామం టేకులగూడెం ప్రజలకు సోమవారం నాడు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.

పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రామిరెడ్డి, గాంధీ, గోపాలరావుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వినయ్,దీవెనకుమారీలు సేవాదృక్పథంతో పంపిణీ చేసినట్లు తెలిపారు.

అధిక చలితీవ్రతలు దృష్టిలో ఉంచుకొని అటవీప్రాంతంలో చలితో బాధపడుతూ నివసిస్తున్న గిరిజనులకు సహాయం చేయాలనే ఆలోచనతో ముందుకొచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా టేకులగూడెం గ్రామస్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయిరెడ్డిగూడ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తా సర్పంచ్ కొంగల్ల అనీత కృష్ణ




**కందుకూర్ :డిసెంబర్ 22 (జనసముద్రం )**
సాయిరెడ్డిగూడ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తానని గ్రామ సర్పంచ్ కొంగల్ల అనీత కృష్ణ అన్నారు.సోమవారం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం కొంగల్ల అనిత కృష్ణ మాట్లాడాతూ సత్తినేని వెంకట్రాంరెడ్డి రెడ్డి సహకారంతో గ్రామంలోని సి సి రోడ్లో డ్రైనేజీ సమ స్యల గ్రామంలోని అన్ని సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేస్తానని సేవా చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని గ్రామంలోని మతం భేదం లేకుండా అన్ని వర్గం లకు పని చేస్తానని తెలిపారు పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు.

## కోటగడ్డ గ్రామంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లు ప్రమాణ స్వీకారం







**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 22**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ గ్రామపంచాయితీ కార్యదర్శి హనుమంతరావు మరియు స్పెషల్ ఆఫీసర్ ఈ కార్యక్రమం నూతన సర్పంచ్ గా కాయం వరలక్ష్మి సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.

అదేవిధంగా ఉప సర్పంచ్ మేడ శీను వార్డు సభ్యులు దొంతు పురుషోత్తం సిరి గద్దె సందీప్ ఖాయం జ్యోతి స్వర్ణపాక అపర్ణ ఎర్రి పూతల కుమార్ పసనాది శిరీష కాయం వెంకన్న ప్రజల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కోటగడ్డ గ్రామ పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలు

**జనసముద్రంన్యూస్,కోహెడడిసెంబర్22: (కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో ని 27 గ్రామపంచాయతీ సర్పంచులు సోమవారం పదవీ ప్రమాణ స్వీకారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శితో పాటు , ప్రమాణ స్వీకారం నిర్వహించే అధికారి హాజరుకాగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం కావించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు తమ కార్యాలయంలో పూజాధి కార్యక్రమాలు నిర్వహించు కొని పదవీ బాధ్యతలను చేపట్టారు. మండల కేంద్రమైన కోహెడలో బందెల సుజాత బాలకిషన్, ఉప సర్పంచ్ కందాల వెంకటేష్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మసాగర్ పల్లెలో సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి, తీగలకుంటపల్లిలో సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డిలు, అలాగే అన్ని గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు.







ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు ఎన్నికైన వారిని పూలమాలలతో సత్కరించారు. సర్పంచులు తాము ఎన్నికైన సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామాభివృద్ధికి నిస్వార్థంగా సేవలు అందిస్తామని గ్రామాభివృద్ధికి పాటుపడతామనిరాజకీయకక్షలుఉండవని ఘంటాపథంగా చెప్పారు.

## ప్రమాణస్వీకారం చేసిన డిండి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22: డిండి :**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో సర్పంచ్ పదవికి ముగ్గురు మొనగాళ్లు పోటీ చేశారు.బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గిరమోని శ్రీను,కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి వావిళ్ళ సలయ్య,ఇండిపెండెంట్ అభ్యర్థి నల్లగంతుల రవి గల అభ్యర్థులు త్రిముఖ పోటీలో పాల్గొన్నారు.ఈ పోటీలో ప్రత్యర్థులపై నల్లగంతుల రవి 333 ఓట్ల మెజారిటీతో విజయ దుందుభి మోగించి,సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.గ్రామంలో 14 వార్డులకు గాను బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గుర్రం సురేష్ 5వ,ఆరెకంటి



సైదమ్మ 6వ, సభావత్ జానకీ జైపాల్ 9వ, మహమ్మద్ కౌసర్ రషీద్ 13వ, మూడవత్ కవిత భాస్కర్ 14వ, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు కర్నాటి జయమ్మ శ్రీను 3వ, మాకం పావని సైదులు 5వ, వంగాల దివ్య ప్రవీణ్ రెడ్డి 8వ,బుషిపాక బాలయ్య 10వ,నూకం మణెమ్మ చంద్రయ్య 12వ,బిజెపి బలపరిచిన అభ్యర్థి మాదమోని అమృత్ 11వ,ఇండిపెండెంట్ అభ్యర్థులు వేముల శ్రీను 1వ,కూతటి మహేష్ 2వ,బల్మూరి రాజు 7వ వార్డులలో గెలుపొందారు.ఉపసర్పంచ్ గా బిఆర్ఎస్ అభ్యర్థి మహమ్మద్ కౌసర్ రషీద్ ఎన్నికయ్యారు.సోమవారం డిండి గ్రామపంచాయతీ ఆవరణలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రామలింగేశ్వర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి జంగయ్య నూతన పాలకవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం నూతన పాలకవర్గం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గ్రామస్తులు, యువకులు,రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో తను ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి డిండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.కాయితి పర్వత్ రెడ్డి, ఎలకుర్తి రమేష్,వంగాల లక్ష్మారెడ్డి,ఆమనగంటి కృష్ణ,భయ్యా మల్లయ్య, బుసిపాక వెంకటయ్య,మేకల కాశన్న,నల్లగంతుల మల్లేష్, మాధవ్ గౌడ్,అబ్దుల్ ఖయ్యూం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లకు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపైన సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని యువకులు గ్రామస్తులు,స్నేహితులు, సన్నిహితులు,బంధువులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఏలూరు టిడిపి అధ్యక్షులని కలిసిన ద్వారకాతిరుమల సీనియర్ నాయకులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**డిసెంబర్ 22 ద్వారకాతిరుమల.**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అందరి మన్ననలను అందుకుని ఏలూరు శాసనసభ్యులుగా అఖండమెజారిటీతోగెలుపొంది ప్రజల మన్ననలతో పాటు అధిష్టానం ఆశీస్సులు కూడా పొందిన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన బడేటి రాధా కృష్ణయ్య చంటి వారి క్యాంపు ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన ద్వారకాతిరుమల మండలం నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, ఎమ్మెస్సార్ ట్రస్ట్ అధినేత మొగతడకల శ్రీనివాసరావు, పాకలపాటి గాంధీ, డివీఎస్ .చౌదరి శాలువా కప్పి సత్కరించారు. స్వామివారి ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అట్టహాసంగా పెద్దెముల్ సర్పంచ్ ప్రమాణ స్వీకారం

### సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన ప్రత్యేక అధికారి ధీరజ్ కుమార్ పంచాయితి కార్యదర్శి లాలప్ప

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (డిసెంబర్ 22)**
పెద్దేముల్ మండల కేంద్రంలో ఈ నేల 11వ తేదీ నిర్వహించిన పంచాయితీ ఎన్నికల్లో భాగంగా గెలుపొందిన సర్పంచ్ డివై.చిన్న నర్సిములు, ఉపసర్పంచ్ డివై.ప్రసాద్ బాబు మరియు 11 మంది వార్డు సభ్యుల చేత పంచాయితి కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించిన మండల ప్రత్యేక అధికారి ధీరజ్ కుమార్ సర్పంచ్ కోసం ఏర్పాటు చేసిన ఛాంబర్లో సర్పంచ్ డివై. చిన్న నర్సిములు కు తన కుర్చీలో కూర్చోబెట్టి పదవి భాధ్యతలు అప్పగించి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులను పూలమాలలు,శాలువాలతో సన్మానించి మిటాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రత్యేక అధికారి ధీరజ్ కుమార్,పంచాయితీ కార్యదర్శి లాలప్ప,కారోబార్ నర్సిరెడ్డి.సర్పంచ్ గా భాధ్యతలు స్వీకరించిన డివై. చిన్న నర్సిములు మాట్లాడుతు గ్రామాభివృద్ధికై నిరంతరము పాటుపడతానని,



అన్ని వార్డులలో తిరిగి సమస్యలను తెలుసుకొని దశల వారిగా పరిష్కరిస్తానని ముఖ్యంగా రోడ్లు,సైడ్ డ్రైన్ గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని మరియు తాగు నీరు సమస్యలు తలెత్తకుండా చూస్తానని వీధి దీపాలకై నిరంతర పర్యవేక్షిస్తానని తెలిపారు. ప్రధానంగా మిషన్ భగీరథ నీరు వృధ్ధిగా పోకుండ గ్రామ పంచాయితీ ఆధ్వర్యం లో ప్రతి నల్ల కనెక్షన్



కికులాయిలను అమర్చి నీరువృధా పోనివ్వకుండా జాగ్రత్తలు తిసుకుంటామని తేలిపారు.
అనంతరం గ్రామపంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.

## బిఎన్ తిమ్మాపురం సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎడ్ల వెంకట్ రెడ్డి








**జనసముద్రం జిల్లా ప్రతినిధి:**
భువనగిరి మండలం లోని బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ గా ఎడ్ల వెంకటరెడ్డి సోమవారం పదవి బాధ్యతలను చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఇటీవల గ్రామ ఇనామినస్ అయినా ఎడ్ల వెంకట్ రెడ్డి సర్పంచి గా ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు.
ఈసందర్భంగా బి ఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ గా ఎడ్ల వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ గా డొంక శ్రీశైలం వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఇనామినెస్ చేసిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.
బిఎన్ తిమ్మాపురం గ్రామాన్ని సభ్యుల సహకారంతో అభివృద్ధి సంక్షేమం మౌలిక వసతుల కల్పనలో ప్రతి పైసా పారదర్శకంగా ఉండే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ముప్పు ప్రాంతాలకు ఆర్ఎన్ఐ ప్యాకేజీ అర్హులైన వారికి ఇప్పిస్తానన్నారు. కొత్త కాలనీలో లైట్లు రహదారులు వాటిని నూతన డ్రైనేజీ నిర్మాణం విద్య ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ తాగునీరు విద్యుత్ మెరుగుపరిచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ముందు వరుసలో వుండే విధంగా కృషి చేస్తానని అన్నారు.
అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది శానిటేషన్ సిబ్బందికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డిమాజీఎంపిటిసిఉడుతశారద ఆంజనేయులు రైతు కన్వీనర్ నర్సిరెడ్డి , సమీ , గ్రామ సెక్రెటరీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టుల నిరసన సక్సెస్

**- అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకు జర్నలిస్టుల అరెస్టు తప్పలేదు**
**- జిహెచ్ఎంసిలో విజిలెన్స్ అధికారులు అవినీతిని ప్రోత్సహిస్తున్నారా.?**
**- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి**
**- కమిషనర్ ను తప్పుతోవ పట్టిస్తున్న టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారులు**
**- మేము అవినీతి అక్రమాలు చేస్తే ఎవరు చర్యలు తీసుకోలేరని సవాల్ విసిస్తున్న సర్కిల్ అధికారులు**
**- అవినీతి అక్రమాలు చేసే అధికారులు సేఫ్.. ప్రశ్నించే జర్నలిస్టులకే బెదిరింపులు, అక్రమ కేసులు**
**- మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి.. కాంగ్రెస్ వచ్చింది అవినీతి భారీగా పెరిగిపోయింది**
**- అవినీతి అక్రమాలపై మా పోరాటం ఆగదు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులు**






**జనసముద్రం హైదరాబాద్:**
జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను కట్టడి చేయాలని అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జర్నలిస్టును బెదిరించడంతోపాటు దూషించిన ముషీరాబాద్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు పై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులు ఏకమై సోమవారం ఉదయం 11 గంటలకు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ అవినీతి అక్రమాలపై రాసి రాసి అలసిపోతున్నామని ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో క్రింది స్థాయి ఉద్యోగులు, అధికారులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోకుంటే ఇక ఎవరు చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు ఓ జర్నలిస్ట్ వివరణ కోరగా ఆయన బెదిరించడంతోపాటు, దూషించడం ఎంతవరకు సమంజసమని ఈ విషయం పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇదే కాకుండా అక్రమ నిర్మాణాలపై వార్తలు రాస్తున్న రిపోర్టర్ల పై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని అవినీతి అక్రమాలను కట్టడి చేయలేనప్పుడు మున్సిపల్ చట్టం ఎందుకని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలతో ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ హస్తవ్యస్తంగా మారిందని భవిష్యత్తులో పెను ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగం అసలు విధులు నిర్వహించడం లేదా.? అందుకోసమేఅక్రమనిర్మాణాలుఇలాపెరిగిపోతున్నాయన్నారు. అవినీతి అక్రమాలకు సపోర్ట్ చేసే అధికారులకు ఉన్నంత సపోర్ట్ అవినీతి అక్రమాలను ప్రశ్నించే ప్రజలకు రిపోర్టర్లకు లేదన్నారు. అక్రమాలు చేసి కోట్లు సంపాదించి ప్రశ్నించిన వారిపై అక్రమా కేసులు పెట్టడం ఆనవాయితీగా మారిందని దీనిపై స్పందించవలసిన ప్రతిపక్ష నాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండి ఎవరికి ఉపయోగమని ప్రభుత్వాన్ని ప్రజల ప్రక్షాళన ప్రశ్నించ లేనప్పుడు మరి ప్రతిపక్ష నాయకులు ఎలా అవుతారో వాళ్ళ విజ్ఞతకే తెలియాలి అన్నారు.

ఈరోజు రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది జర్నలిస్టులేనని ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు అవినీతి అక్రమాలను ప్రశ్నించి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**జర్నలిస్టుల అరెస్ట్..**
జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులను అరెస్టు చేసి సైఫాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. జిహెచ్ఎంసిలో కోట్లల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులను అరెస్టు చేయడం సమంజసం కాదని దీనిపై ప్రభుత్వం స్పందించి వెంటనేపూర్తిస్థాయివిచారణ చేపించాలని ముఖ్యంగా ఏసీబీ అధికారులచే టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ అధికారుల తో పాటు డిప్యూటీ కమిషనర్ల అవినీతిపై ఏసీబీ విచారణ చేయాలని జర్నలిస్టులు కోరారు.
అరెస్టులు ఖండిస్తున్నాం.. తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం..
భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్..
అవినీతి అక్రమాలను కట్టడి చేయమన్నందుకు జర్నలిస్టులను అరెస్టు చేయడం ఏమిటని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు,భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ ప్రశ్నించారు.
మరి అధికారులు అవినీతి అక్రమాలు చేస్తే ఎవరు ప్రశ్నించాలని ప్రతిపక్షాలు చేయవలసిన బాధ్యత జర్నలిస్టులు చేస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కి పడుతుందని ప్రశ్నించారు.
జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టిన జర్నలిస్టులను అరెస్టు చేసిన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ప్రభుత్వానికి చేతనైతే జర్నలిస్టులు రాసిన సమస్యలపై అవినీతి అక్రమాలపై ప్రభుత్వ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.